102197

సంపుటం 11 సంచిక 192

గోలకొండపత్రిక

రిజిష్టర్ హెచ్. నెం 45 స్థాపితం 1925

5-6-58 హైదరాబాదు గురువారం

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ.

4 పేజీలు 7 నయాపైసలు

GOVT. OF ANDHRA PRADESH NEWS PAPER FILE UNIT

వర్షాలకోసం యజ్ఞం: నేపాల్ ప్రభుత్వనిధి

ఖాట్మండు, జూన్ 4

నేపాల్ ఆహారపరిస్థితిని అస్తవ్యస్తంచేస్తూ గత ఆరేడాదినుండి పర్వడి ఉన్న వర్షాభావస్థితిలోలగి తగినంతగా వర్షాలుపడి పంటలుపండే నిమిత్తం నేపాల్ దైవతం పశుపతినాథ దేవుని ప్రీత్యర్థం యజ్ఞ- ప్రార్థనలు జరిపేందుకు నేపాల్ ప్రభుత్వం ఒకనిధిని ఏర్పాటుచేసింది. భాటాండులోయ కమిషనర్‌కు యీ విషయమై అధికారాలివ్వబడ్డాయి. అమెరికా నుండి 20 వేల టన్నుల గోధుమ సప్లయి గాని, ఇండియానుండి అనేకవేల టన్నుల బియ్యం సప్లయిగాని నేపాల్ పరిస్థితిని బాగుపరచలేదు.

ధూళితుఫాన్లో 6గురిమృతి, 12గురికి గాయాలు

షోలాపూర్, జూన్ 4: గతరాత్రి షోలాపూర్ జిల్లాలో తీవ్రంగా ధూళితుఫాను సంభవించినందున ఒక్క బార్సి తాలూకాలోనే ఆర్గురుచని పోయారు, 12 మందివరకూ గాయపడ్డారు. ఈ ధూళితుఫానులో ఒక ఎడ్లబండి చిక్కుకుంది. అందులో ఒక పెండ్లిపార్టీఉంది ఎద్దులు కట్టువిప్పు కొని పారిపోగా బండి తుఫాను తీవ్రతకు దొర్లుకుంటూపోయి ఒక బావిలోపడింది. తప్పుకున్నవారు తప్పుకోగా ఒక స్త్రీ, నల్గురు బాలికలు, ఒక పసిపాప మరణించారు. చెట్లుకూలినందున పాఠశాలల నుండి వస్తున్న 10 మంది బాలురు, ఇద్దరు టీచర్లు గాయపడ్డారు.

పంజాబ్ సరిహద్దుల్లో పాకిస్తాన్‌దళాలకాల్పులకు ఏడుగురిబలి

శిఖరాగ్రసమావేశానికిఅనుకూల వాతావరణం

ఐసెన్‌హోవర్ ప్రతిపాదనను కృశ్చేవ్ ఆమోదించడంపై ప్రధాని నెహ్రూ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 4

సాంకేతిక నిపుణుల సమావేశం జరగాలని అమెరికా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ ప్రతిపాదించడం, దానిని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ ఆమోదించడం క్రమేణా శిఖరాగ్ర సమావేశానికి దారితీసే సంఘటనలని ప్రధానినెహ్రూ నేడిక్కడ అన్నారు.

ప్రధానినెహ్రూ నేడు విజ్ఞాన భవనంలో జరిపిన పత్రికావిలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ "ముఖ్యవర్గాలు మనం హాజరుకావాలని కోరితే ఇండియా అట్టి శిఖరాగ్ర సమావేశంలో పాల్గొంటుంది. కాని మనం హాజరైనా కాకున్నా అట్టిసమావేశం విజయాన్ని సాధించాలనే మనం వాంఛిస్తాం" అని నెహ్రూ అన్నారు.

పాకిస్తాన్ కాల్పులు

అస్సాం సరిహద్దుపై పాకిస్తానీ వర్గాలు తరచు కాల్పులు జరపడం శోచనీయమనీ అవి "పిల్లచేష్ట" లనీ, ఇండియా ఇట్టి చర్యలకు బెదిరిపోతుందనుకోవడం పొరబాటనీ నెహ్రూ అన్నారు.

పంజాబ్ సరిహద్దులపై యిటీవల జరపబడిన కాల్పులు తనను కలత పరిచివని నెహ్రూఅన్నారు. ఇట్టి గుండాయిజాన్ని భారతదేశం సహించలేదు. జరిగిన నష్టానికి పరిహారాన్ని కోరుతుండన్నారు.

భారతదేశ తూర్పు సరిహద్దులో నాగులను ప్రోత్సహిస్తున్నందుకు పాకిస్తాన్‌ను ప్రధాని విమర్శించారు కొందరు నాగులు తరచుగా పాకిస్తాన్ సహాయాన్ని కోరుతూ వచ్చారు. పాకిస్తాన్ అధికారులు కొందరు వారిని ప్రోత్సహిస్తున్నట్లు తెలుస్తున్నది. అయితే ఈ ప్రోత్సాహం ఏ విధంగా ఎంతవరకూ ఉన్నదీ తనకు తెలియదన్నారు.

పాకిస్తాన్‌కు భారత దేశంపైగల క్రోధం కొద్దీయిలా జరుగుతుండవచ్చునని నెహ్రూ అన్నారు.

ఫ్రాన్సులో పరిస్థితి

ఫ్రాన్సులోని పరిస్థితిపై వ్యాఖ్యానించడానికి నిరాకరిస్తూ అల్జీరియాలోని పరిస్థితిని అణచివేసిన విధానం ఆశ్చర్యకరంగా ఉన్నదని నెహ్రూ అన్నారు. ఏ దేశంలోగాని యిట్టి పరిస్థితి తలెత్తరాదన్నారు.

రష్యా - యుగోస్లేవియా

రష్యా-యుగోస్లేవియా సంబంధాలపై వ్యాఖ్యానించడానికి కూడ నెహ్రూ నిరాకరించారు. ఉభయ దేశాలవివాదాలపై తానుతీర్పులుచెప్పలేనన్నారు.

శిఖరాగ్ర సమావేశం

శిఖరాగ్ర సమావేశం జరిగే అవకాశాలపై వ్యాఖ్యానించ వలసిందిగా కోరగా ఈ విషయమై ఏమైనా అభివృద్ధి జరిగిందీలేనిదీ తనకు తెలియదని నెహ్రూ అన్నారు. అయితే సమావేశం మాత్రం జరగవచ్చునని తాను నమ్ముతున్నానని నెహ్రూ అన్నారు

అంటార్కిటిక్‌లో శాంతి పరిపోషణ

అంతర్జాతీయ సమావేశానికి సోవియట్ సమ్మతి

మాస్కో, జూన్ 4

సోవియట్ యూనియన్ అంటార్కిటిక్ ప్రాంతంలో శాంతి పరిస్థితులను అభివృద్ధి పరచడానికి అంతర్జాతీయ సమావేశం జరగాలని ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ సూచన నంగీకరించింది. నిన్న వెలువడిన ప్రకటనలో ఈ సమావేశము ఈ ప్రాంతంలో యిప్పుడు ఆసక్తికల దేశాలకేకాక ప్రపంచంలోని ఏ దేశమైనా విజ్ఞానపరిశోధనలు సాగించదలచిన యెడల అవి గూడ పాల్గొనాలని కోరుతున్నది.

యీ సంగతి మాస్కో రేడియో నేడు ప్రకటించింది. ఈ లేఖ విదేశాంగశాఖా కార్యాలయమునకు సోవియట్ రాయబారి మెన్షికోవ్ చేత అందజేయబడింది. ఈ లేఖలో రష్యా ప్రభుత్వం పంచ ప్రజల క్షేమానికై ఒక ఒడంబడిక చేసుకొనడం సాధ్యమని భావిస్తున్నది అని గూడా ఉంది.

"నేను నాయకుడనవుతానని ఎన్నడూ అనుకోలేదు"

న్యూఢిల్లీ, జూన్ 4

నాను ఎన్నడూ అనుకోకుండా నాయకపదవికి వచ్చానని నేడు ప్రధాని నెహ్రూ విలేఖరుల గోష్ఠిలో అన్నారు. "న్యూస్టేట్సుమన్ అండ్ నేషన్ పత్రికలో కింగ్సువే మార్టిన్ ఒకవ్యాసం వ్రాస్తూ కాంగ్రెస్ వామదక్షిణ పక్షాలుగా విభజింప బడిపోతుందని నెహ్రూ వామపక్షానికి నాయకుడవుతాడని పేర్కొన్న అంశాన్ని ఒక విలేఖరి నేడు నెహ్రూ దృష్టికి తేగా ఆయన ఇలా అన్నారు.

"నేను నాకు నాయకత్వం వహించుకుంటే చాలు. నాకు నాయకత్వం మీద శ్రద్ధలేదు, అనుకోకుండా నేను నాయకుడనయ్యాను. అందువల్ల నేబహుశా నేను విజయవంతంగా నాయకత్వం నిర్వహించ గల్గుతున్నానేమో, నాయకత్వానికి నేను అర్హులు చాచలేదు. నేను అనుకోనిది జరిగింది, నేను అనుకొన్నది జరుగనేలేదు."

అయితేమీరుపొందనిదేమిటి అని ఒకవిలేఖరి ప్రశ్నించాడు గాని నెహ్రూ జవాబివ్వలేదు.

(యు. పి. ఐ)

ముగ్గురు స్త్రీల దుర్మరణం

జనగామ, జూన్ 4

ఇక్కడికి మూడు మైళ్ళదూరంలో గల చౌడవరం గ్రామంలో సున్నపు త్రవ్వకానికి వెళ్ళిన స్త్రీలు రాజమ్మ లచ్చమ్మ బుచ్చమ్మ అనువారలు మరణించారు. నాల్గవ స్త్రీ మల్లమ్మ కొనఊపిరితో జనగామ ఆస్పత్రిలో చేర్పబడినది.

భూమిపైనేగాక మిగతా ఆస్తులు, ఆదాయాలపై కూడా పరిమితి నిర్ణయం

అవసరమని వ్యవసాయమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి వివరణ

హైదరాబాద్, జూన్ 4

వ్యవసాయమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నేడిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ కేవలం భూమిపైనే గరిష్ఠ పరిమితిని నిర్ణయిస్తే అది సరియైన చర్య కాబోదనీ వేతనాలతోసహా అన్ని విధాల ఆస్తులు, ఆదాయాలపైనా పరిమితిని నిర్ణయించాలనీ అన్నారు.

తిండిగింజల ధరలు, భూ సంస్కరణలు తదితర సమస్యలపై విలేఖరుల ప్రశ్నలకు జవాబిస్తున్న మంత్రి రు. 5,400 ఆదాయం వచ్చే భూమినే గరిష్ఠ పరిమితిగా నిర్ణయించడం విషయమై బహిరంగంగా చర్చజరుగుతున్నదన్నారు. భార్య భర్త ఒకరిద్దరు పిల్లలున్న కుటుంబానికి ఆ భూమి సరిపోవచ్చు. కాని పిల్లల ఉత్పత్తిలో పరిమితి లేకుండా ఈభూమి పరిమితిని నిర్ణయిస్తే పిల్లల్ని జీవితంలో స్థిరపర్చడం కష్టసాధ్యమని ఆయనన్నారు.

ఈ పరిమితి భూమిలోనే పిల్లలకు విద్యా, వైద్య తదితర సౌకర్యాల్ని సమకూర్చ వలసి వస్తుందన్నారు. అయితే కుటుంబ సభ్యుల సంఖ్య పెరిగితే రక్షణ కలిగించడం అవసరమన్నారు.

మొత్తం ఆదాయంలో సగం లాభమని ఎవరైనా భావిస్తుంటే ఆఅభిప్రాయాన్ని సవరించాలన్నారు. అనేక అంశాలపై ఆధారపడి ఉత్పత్తి ఖర్చును నిర్ణయించాలి. లెక్కలు కట్టనిదే నిష్పత్తిని నిర్ణయించలేము.

పారిశ్రామిక ఆస్తికి పరిమితిని నిర్ణయించడం భూమికి నిర్ణయించడానికంటె తేలికని ఆయనన్నారు. అదే విధంగా సంస్థలలో వాటాలు, బ్యాంకులలో ఆస్తులు, వేతనాలపైకూడ పరిమితిని నిర్ణయించాలన్నారు.

ఉత్పత్తికి నష్టమా?

భూసంస్కరణలు ఉత్పత్తికి నష్టం కల్గించునని మంత్రి అన్నారు. కమతాల పరిమితిని తగ్గించడం, భూమిపై గల శ్రద్ధ తగ్గడంవలన ఉత్పత్తి పెరగదన్నారు.

ధాన్యం ధరలు

గత రెండు సంవత్సరాలలో తిండిగింజల్ని పండించే భూమిపరిమితి తగ్గినదని శ్రీ తిమ్మారెడ్డిఅన్నారు. 1956-57 లో ఉత్పత్తి 71,70,000 టన్నులు కాగా ఆ తరువాతి సంవత్సరం అది 69,73,000 టన్నులకు తగ్గింది. ఈ సంవత్సరం పంట మరింత తగ్గగలదని ఆశించ బడుతున్నదన్నారు.

వ్యవసాయదారులకు సంతృప్తికరంగాని నిలకడలేని ధరల ఫలితంగాకూడ పంట తగ్గిపోతున్నదని ఆయనన్నారు.

"నా అభిప్రాయంలో వచ్చే ఏడు కొద్దిపాటి భూ వసతి గలవారు ఎట్టి ఉత్పత్తినీ సాధించలేక పోవచ్చు. అందుబంజరుగా మారిన భూముల్ని పశుగ్రాసానికిఉపయోగించవచ్చు. వాడిజ్య పంటలకు కూడ ఉపయోగించ వచ్చు" అని మంత్రి అన్నారు.

విదేశీమారకంలోక్లిష్ట స్థితి ఏమీలేదు

ప్రధాని నెహ్రూ వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 4

భారతదేశాన్ని ఎదుర్కొంటున్న విదేశీ మారకం యిబ్బందుల్నిగురించి వ్యాఖ్యానించవలసిందిగా నేటి విలేఖరుల గోష్ఠిలో ప్రధాని నెహ్రూను కోరగా క్లిష్టపరిస్థితి తలెత్తితే అదిచర్చనీయాంశమౌతుందనీ, కాని ప్రస్తుత విదేశీ మారకం పరిస్థితిలో అట్టిక్లిష్టత ఏదీ లేదనీ, అది ఎప్పుడూ ఉండేదేనని అన్నారు.

బూర్గంపాడులో అగ్ని ప్రమాదం

భద్రాచలం, జూన్ 4

బూర్గంపాడు పంచాయత్ బోర్డు అధ్యక్షుని ఇల్లు అగ్ని ప్రమాదం కారణంగా కాలిపోయినది. ఈప్రమాదంలో ఈతని రెండు పశువులు చనిపోయినవి. కలిగిన ఆస్తినష్టం రు. 4 వేలు.

13 మంది పోలీసులను బందీలుగా గొనిపోయారట

దుర్రాక్రమణ జరుపబోయి అశాంతిచేకూర్చి శాంతికోసం ప్రయత్నిస్తూ తెల్లజెండా క్రింద సమావేశమైన భారతీయదళాలపై అక్రమచర్య

చండిగఢ్, జూన్ 4

పాకిస్తాన్ పోలీసుదళం నిన్న ఫజిల్కా అనుచోటికి 12 మైళ్ళదూరానగల సరిహద్దు ప్రాంతంలో ఇండియన్ సరిహద్దు దళంమీద సహేతుకంగా కాల్పులు జరిపినందువల్ల ఒక అసిస్టెంటు సబిన్‌స్పెక్టరు, 6 గురు కానిస్టేబిల్స్ చనిపోయారు. పాకిస్తాన్ దళాలవారు 1 సబిన్‌స్పెక్టరును, 13 గురు కానిస్టేబుల్స్‌ను బంధించి కొనిపోయారు కూడా.

పంజాబ్ ప్రభుత్వం యీ సరిహద్దు కాల్పుల సంఘటనను కేంద్రానికి టెలిఫోన్ ద్వారా తెలియజరిచింది.

జూన్ 1వ తేదీ ఉదయం పాకిస్తాన్ దళాలు ఇండియా ఆధీనంలో ఉన్న ప్రాంతానికి- సరిహద్దుగా ఉన్న ఒక కాలువను దాటివచ్చి దుర్రాక్రమణ జరుపాలని ప్రయత్నించాయి. కాని భారతీయ పోలీసుదళం అటకాయించినందున ఆ దళాలు వెనుదిరిగిపోయాయి-

మరునాడు పాకిస్తాన్ వైపున దళాలు సమీకరించ బడ్డాయి- దాన్ని గమనించి భారత దళాల డి- ఐ- జి- పాకిస్తాన్ అధికారులకు వార్త చెప్పి పంపి యీ పరిస్థితినిగురించి ఆలోచించేందుకు జూన్ 3 సాయంత్రం ఉభయ పక్షాల అధికారుల సమావేశం ఏర్పాటుచేశాడు- జూన్ 3వ తేదీ ఉదయం సరిహద్దులలో తీవ్రత ఏర్పడింది. ఏర్పాటైన సమావేశానికి ముందు ఏ విధమైన అవాంఛనీయ సంఘటనగాని జరుగకుండా ఉండేందుకు ఇండియా దళం అధికారులు పాకిస్తాన్ దళాధికారులతో ఒక సమావేశాన్ని తెల్లజండాక్రింద ఏర్పాటు చేశారు- ఈ తెల్లజండా క్రింద సమావేశం ఏర్పాట్లు జరుగుతుండగానే పాకిస్థాన్ దళాలు కాల్పులు జరిపాయి, ఫలితంగా 7 గురు భారతీయ పోలీసులు చనిపోయారు 3 వ తేదీ అంతా కాల్పులు సాగుతూనే ఉన్నాయి. 14 మంది భారతీయ పోలీసుల్ని పాకిస్థాన్ వారు బందీలుగా పట్టుకున్నారు కూడా.

ఈ వేళ భారతీయ డి, ఐ. జి. పాకిస్తాన్ అధికారులను కలిసిమాట్లాడగా యుద్ధవిరమణకు వారంగీకరించారు. పట్టుకొన్న వారిని విడుదల చేయడానికి, చనిపోయిన వారి శవాల్ని అప్పగించడానికి కూడా పాకిస్తాన్ అధికారులు ఒప్పుకున్నారు.

ఈ ఒప్పుకున్న అంశాలు కార్యరూపం కాల్సినదీ లేనిదీ ఇంకా తెలియరాలేదు,

(యు. పి. ఐ)

సి. ఐ. డి, అధికారిగా నటించిన స్త్రీ అరెస్టు

హైద్రాబాద్, జూన్ 4

సి. ఐ. డి. అధికారిగా నటించిన మిస్ విక్టోరియా అను 21సంవత్సరాల వనితాను తాజ్‌మహల్ హోటల్ వద్ద సుల్తాన్ బజారు పోలీసులు అరెస్టు చేశారు.

20మందితో బర్మాలో యునుకొత్తమంత్రివర్గం ప్రకటన

నేడే అవిశ్వాస తీర్మానం కూడా, ఓటింగ్ సోమవారంనాడు

రంగూన్, జూన్ 4

బర్మాప్రధాని యునుయీ రాత్రి తన 20 మంది సభ్యులుగల కొత్త మంత్రివర్గాన్ని ప్రకటించాడు.

అసలు యును 80 మంది సభ్యులుగల మంత్రివర్గాన్ని ప్రకటించాల్సి ఉండగా యీ సాయంత్రం బర్మా ఉపప్రధాని బాస్వీ నాయకత్వాన 15గురు ప్రతిపాదితమంత్రులు(అసంతృప్తవర్గం) రాజీనామా యివ్వడంతో మిగిలిన 15 గురికి మంత్రి పదవుల్ని చేర్చుకొని ప్రధాని యును 20 మంది గల మంత్రివర్గాన్ని ప్రకటించవలసి వచ్చింది.

ప్రధాని యును రక్షణ శాఖను కూడా నిర్వహిస్తాడు. విదేశాంగ మంత్రిగా సాప్ కున్‌కియోయే ఉంటారు.

ప్రస్తుతపు తటస్థ విదేశాంగ విధానాన్నే యును అనుసరిస్తూ అవలంబించగలడట.

రాజీనామా చేసిన అసంతృప్త వర్గం రేపొక అవిశ్వాస తీర్మానాన్ని తేనున్నది. ఈ తీర్మానంపై ఓటింగ్ సోమవారంనాడు జరుగుతుంది.

అల్జీర్స్‌లో డిగాలికి గొప్ప స్వాగతం

అల్జీర్స్, జూన్ 4

నూతనఫ్రెంచిప్రధాని జనరల్ ఛార్లెస్ డిగాలీ యీ వేళ అల్జీర్స్ చేరగానే బ్రహ్మాండమైన స్వాగతం యివ్వబడింది. మే 13 న అల్జీరియా విప్లవం నూతనస్థాయినందు కొన్న నాటినుండి యేవ్యక్తి నాయకత్వం డిమాండుచేయబడుతున్నదో ఆవ్యక్తి- డిగాలీ- రాకసందర్భంగా నేడు అల్జీరియాలో సెలవు ప్రకటింపబడింది.

డిగాలీ యీ ఉదయం కార్సిక్ జెట్ విమానంలో ప్యారిస్ నుండి బయలుదేరాడు. అల్జీర్స్ చేరుకొనేముందు అల్జీరియా లోని విమానాలు డిగాలీ ప్రయాణంచేస్తున్న విమానానికి ఎదురేగి ఎస్కార్ట్ గా కొనితెచ్చాయి. రెండో ప్రపంచయుద్ధంలో జనరల్ డిగాలీ నాయకత్వం వహించిన స్వచ్ఛంద ఫ్రెంచిసేనల గుర్తురూపంలో (రెండు అడ్డగీతల క్రాస్) యీవిమానాలు ఎగురుతూ విస్కార్ట్‌గా డిగాలీ విమానాన్ని అల్జీర్స్ చేర్చాయి.

ఫ్రెంచి ప్రధాని జనరల్ డిగాలీ నేడు ప్యారిస్‌నుండి విమానంలో అల్జీరియాకు వచ్చారు. ఆయన "కారవెల్లె" జెట్ విమానం 10-32 గంటలకు విమానాశ్రయం చేరింది.

అల్జీర్స్ విమానాశ్రయంలో డిగాలీకి ఫ్రెంచి సేనాని రావూల్ సలాన్, మాజీ అల్జీరియా గవర్నర్ జాక్విస్ సొస్టెలి, ఫ్రెంచి మధ్యధరా నౌకాదళాధిపతి అడ్మిరల్ ఫిలిప్ అబోయినూ, అల్జీరియా ప్రజారక్షణ సంఘ సభ్యుడు పాల్ టూప్ జనరల్ జాక్విస్ మస్సూ, ఒక ముస్లిం డా॥ సిద్ కారా, అల్జీరియా ప్రజారక్షణసంఘంలోని కార్సికాప్రతినిధి కర్నల్ తమాజోలు ఘనస్వాగతమిచ్చారు.

డిగాలీతోపాటు ఫ్రెంచిసర్వసేనాని జనరల్ పాల్ ఇలి(ఈతడురాజీనామా ఇచ్చి ఉన్నాడుగాని డిగాలీ పదవికి వచ్చిన తర్వాత తిరిగి నియుక్తుడయ్యాడు) ఫ్రెంచినౌకాదళాధిపతి అడ్మిరల్ హెన్రీ మైకేల్ నామీ, మరి ముగ్గురు మంత్రివర్గ సభ్యులూ కూడా నేడు అల్జీర్స్ వచ్చారు.

డిగాలీ విమానం ఆగగానే పలువురు "ఫ్రెంచి అల్జీరియా చిరకాలం వర్ధిల్లుగాక" అని నినాదాలుచేస్తూ అతనికి స్వాగతమిచ్చారు.

నేడు అల్జీర్స్‌చేరిన ఫ్రెంచిప్రధాని డిగాలీ ప్రత్యేకంగా పిలిపించినందున ప్యారిస్‌నుండి ఫ్రెంచి వైమానికదళాధికారి జనరల్ గ్లీ కూడా ఈసాయంత్రము అల్జీర్స్ చేరాడు.

గురియా అను నగరంవద్ద ఈవేళ ఫ్రెంచి దళాలకు అల్జీరియా విప్లవకారులకు తీవ్రంగా పోరాటం జరిగిందనీ ఫైటర్ విమానాలు, హెలికాప్టర్లలో దిగిన దళాలు పోరాటంలో పాల్గొనవలసి వచ్చిందనీ 5 గురు విప్లవకారులు నిహతులయ్యారనీ తెలిసింది.

నాగార్జునసాగర్ డాంవద్ద శాశ్వతపోలీసుబందోబస్తు

ఆంధ్ర-తమిళ కార్మికఘర్షణల దృష్ట్యా అధికారుల తలంపు

హైదరాబాద్, జూన్ 4

నాగార్జున సాగర్ డాం నిర్మాణములో దాదాపు 20 వేల మంది పనివారు పాల్గొంటున్నందున యీనెల 2 వ తేదీనాడు జరిగిన తమిళ-ఆంధ్ర కార్మిక కొట్లాట దృష్ట్యా యికముందు శాంతి భద్రతలకు ఏవిధంగా భంగము కలుగనీయక జాగ్రత్త పడే నిమిత్తం నాగార్జునసాగర్ వద్ద శాశ్వతంగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తలపెట్టిందని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

సాయుధ రిజర్వుదళం హైదరాబాద్‌నుండివెళ్ళి కృషిచేస్తేతప్పతమిళ-ఆంధ్ర కార్మిక వివాదం అదుపులోనికి రాలేదు. ప్రస్తుతంపరిస్థితి ప్రశాంతంగా ఉంది గాని నిన్న కూడా అర్గురు దౌర్జన్యాలకుగురైనట్లు తెలుపబడుతున్నది. నిన్ననే కొందరు ఆంధ్ర కార్మికులు ఎడమకట్టనుండి కుడికట్టవైపునకు వెళ్ళి మూడు తమిళ దుకాణాల్లోని వస్తువులన్నీ చెల్లాచెదరు చేసి దౌర్జన్యం జరిపారట.

ప్రస్తుతం పోలీసుదళం కార్మికశాలనీలో గస్తీ ఉంది.

ఎగువసభ ఎన్నికలు:

రెండు తెలంగాణ జోన్లలో కమిటీల ఏర్పాటు

ఓటర్లతో సాన్నిహిత్యానికై సమీకృతకృషి జరపాలని పి. సి. సి. అధ్యక్షుని ఉద్బోధ

హైద్రాబాద్, జూన్ 4

ఆంధ్రప్రదేశ్ ఎగువసభకై వివిధ నియోజక వర్గాలనుండి పోటీచేస్తున్న కాంగ్రెసు అభ్యర్థులకు ఓటర్లకు మధ్య సాన్నిహిత్యం నిమిత్తం తగిన సహాయ సహకార కృషి నెరపేందుకు ఉద్దేశించి పి. సి. సి- అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి తెలంగాణ స్థానిక సంస్థల నియోజకవర్గాల అభ్యర్థుల సమావేశం జరిగినప్పుడు ఎగువసభ ఎన్నికల సందర్భంగా ఓటర్లతో సాన్నిహిత్యం నిమిత్తం కాంగ్రెసువాదులు ఎంతో సహకరించి సమీకృతంగా కృషిజరపాలన్నారు. ఈఎన్నికలపద్ధతి కొత్తకాబట్టి పోలింగ్ స్టేషన్‌లలో ఎక్కువ మంది కార్యకర్తల్ని నిలుపాలనీ అంతేకాక ముందుగా ఓటర్లకు యీ పద్ధతిని గూర్చి వివరంగా అర్థంఅయ్యేట్లు చెప్పిఉంచాలని శ్రీ పి. రంగారెడ్డి అన్నారు. కాంగ్రెసువాదులే కాంగ్రెసువాదులకు వ్యతిరేకంగా పనిచేసే అక్రమ ప్రవర్తనను తొలగించుకోవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ జిల్లాలో, వ్యవహారాల్ని సరిదిద్దేందుకు డి. సి. సి అధ్యక్షుడు శ్రీ జె. చొక్కారావు, శ్రీ డి. హనుమంతరావు (ఎం. ఎల్. ఏ) లు ఆ జిల్లాలో పర్యటించాలని శ్రీ రంగారెడ్డి ఆదేశించారు. ప్రతి వారు తమతమ ప్రాంతాలలో పరిస్థితిని సమీక్షిస్తూ కాంగ్రెసు అభ్యర్థులు విజయం చెందగలరని తెలియజేశారు. [ఎ. ఎన్. ఎస్]

గుడివాడ హోమ్యోపతి కాలేజికి 10వేల గ్రాంటు

ఈయేడు దేశీయవైద్యవిధానాల పరిశోధనకై కేంద్రంచే 22.80 లక్షల కేటాయింపు

న్యూఢిల్లీ, జూన్ 4

దేశీయ వైద్యవిధానాలలో పరిశోధననిమిత్తంఈ ప్రభుత్వం 1958-59 సంవత్సరంలో 22.80 లక్షలు కేటాయించింది.

ఇందులో 10 వేల రూపాయలు వరకూ గుడివాడలోని ఆంధ్రప్రదేశ్ హోమ్యోపతిక్ మెడికల్ కాలేజికి లభిస్తాయి.

ఇదికాక జాంనగర్‌లోని ఆయుర్వేద పరిశోధనాసంస్థకు 177000 లు, అలీగఢ్ విశ్వవిద్యాలయ తిబ్బి కాలేజికి 22800 లు, ప్రకృతిచికిత్సలో పరిశోధనకై ఉరినివద్దగల నిసర్గోపచారాశ్రమానికి 3814000 లు గ్రాంట్లు లభిస్తాయి. (యు-పి-ఐ)

మేయర్లకు కార్య నిర్వహణాధికారాలు

అఖిలభారత మేయర్ల మహాసభలో ప్రముఖస్థానం వహించగల చర్చాంశం

హైద్రాబాద్, జూన్ 4

పరిజాస్వామ్య విధానాన్ని అనుసరించి కార్పొరేషన్‌ల మేయర్‌లకు కార్యనిర్వహణాధికారాలను అప్పగించాలని నాగపూర్ మేయర్ ప్రతిపాదించే ఒక తీర్మానం నగరంలో ఈ నెల 6,7,8 తేదీల్లోజరిగే అఖిల భారత మేయర్ల మహాసభలో ప్రధానాంశంగా చర్చకు రాగలదు. కార్పొరేషన్ అధికార పరిధులలో చేపట్టబడే నిర్మాణాల నిమిత్తం కార్పొరేషన్‌లకు ఋణాలు సేకరించే అధికారం ఇవ్వబడాలన్న మరోసూచనకూడా చర్చకు వస్తుంది.

పంచవర్ష ప్రణాళిక నిర్వహణనిమిత్తము స్థానికసంస్థలకు ఎక్కువప్రాధాన్యాన్నిస్తూ రాష్ట్ర కేంద్రప్రభుత్వాల నుండి ఇతోధిక ఆర్థికసహాయం రావాలనీ, వినోదపుపన్ను వసూలుపూర్తిగా కార్పొరేషన్‌లకే వదలి వేయాలనీ, కార్పొరేషన్‌లలో నామినేషన్‌లపద్ధతిని తొలగించాలనీ మరికొన్ని ప్రతిపాదనలు రానున్నాయి.

రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్ సచార్ జూబ్లిహాలులో 6 వ తేదీ సాయంత్రం 5 గంటలకు అఖిలభారత మేయర్‌ల మహాసభకు ప్రారంభోత్సవము జరుపుతారు. హైద్రాబాద్ మేయర్ శ్రీ కిషన్‌లాల్ స్వాగతోపన్యాస మిస్తారు: ఆవేళనేవైస్ గార్డెన్సులో హైద్రాబాద్ కార్పొరేషన్ తరఫున విందు జరుగుతుంది. 7వ తేదీ ఉదయం స్థానిక స్వపరిపాలన మంత్రి శ్రీ డి. సంజీవయ్య సభలో ప్రసంగించిన తరువాత అజెండా ప్రకారం చర్చలుప్రారంభమవుతాయి. ఆరాత్రి గవర్నరు డెలిగేట్లకు విందుచేస్తారు

రోడ్డురవాణా జాతీయకరణం వల్ల, విద్యుచ్ఛక్తివల్ల వచ్చేరాబడిలో కొంత శాతం కార్పొరేషన్లకు ఇవ్వాలని మద్రాసు, హైద్రాబాద్ మేయర్లు ఒక ప్రతిపాదనసభలో చర్చకు పెడుతున్నారు. ప్రభుత్వ ఉత్సవాలలోను లేదా ప్రత్యేక ప్రముఖులు వచ్చినప్పుడు స్వాగతాల్లోనూ ముఖ్యమంత్రి తర్వాత లేదా మంత్రుల తర్వాత ప్రాధాన్యం మేయర్‌కు యివ్వబడాలని మద్రాసు, మేయరు ఆ ప్రాధాన్యం శాసనసభ స్పీకరు తర్వాత మేయరుకు లభించాలని బెంగుళూరు మేయరు మరో తీర్మానాన్ని ప్రతిపాదించగలరు.

(ఎ-ఎన్-ఎస్)

ప్రాగేనీటికోసం కొట్లాట

దేవగఢ్, జూన్ 4

ప్రాగేనీటిని సప్లయి చేయడాన్ని గురించి నిన్న హాసాగఢ్ ప్రాంతంలో రెండువర్గాలవారిమధ్య కొట్లాటసంభవించి ఒకస్త్రీతోపాటు ముగ్గురుగాయపడినారు.

ఒకామె తన ఇంటిలో బావినుండి నీరు చేదుకోడానికి అభ్యంతరం చెప్పగా 200 మంది చేరి నీరు తోడుకోనిమ్మని అభ్యర్థించారు. దానిపై కొట్లాట పెరిగి ముగ్గురు గాయపడినారు.

ఇలాంటి కొట్లాటలే నేడు కూడా ఒకటి సంభవించిందని తెలిసింది.

తిర్మలాయపాలెం బ్లాకులో అభివృద్ధి పనులు

తిర్మలాయపాలెం, జూన్ 4

గతనెల 18 వ తేదీన తిర్మలాయపాలెం బ్లాకులో జాలెగూడెం గ్రామములో శ్రమదానం ద్వారా 4 ఫర్లాంగుల రోడ్డు నిర్మించబడినది. బ్లాకు ఉద్యోగులు, 500 గ్రామపెద్దలు, స్త్రీలు, బాలురు ఈ ఉద్యమంలో పాల్గొని పెద్దరాళ్ళను తొలగించి రోడ్డు నిర్మించిరి.

కాలిరాలగూడెం గ్రామంలో గ్రామగ్రంథాలయము స్థాపించబడెను. గ్రామస్థులు చందాలు ప్రోగుచేసి రేడియోనుకూడా తీసుకొనిరి.

తిర్మలాయపాలెం గ్రామంలో శ్రమదానంద్వారా బండ్లతో మొరం తెచ్చి గ్రామరోడ్డును బాగుపరచిరి. 500 బండ్ల మన్నురోడ్డు బాగుచేయుట కొరకు వాడబడెను. గ్రామ ఆర్చి గ్రామస్థులు నిర్మించుటకు పూనుకొని పని ఆరంభించిరి.

వెంకటాయపాలెం గ్రామంలో శ్రీ సీతారామారావుగారు, బుచ్చయ్యగారు గ్రంథాలయమునకు నుండి 25-5-58 అల్మారీ మరియు500 పుస్తకములు దానపూర్వకముగా ఇచ్చిరి.

బచ్చోడు గ్రామంలో 29-5-58 వరకు గ్రామ సహాయక శిక్షణ శిబిరము నడుపబడెను. 57 మంది గ్రామస్థులకు వ్యవసాయం, పశుపోషణ, నీటి పారుదల మున్నగు విషయములలో తర్ఫీదు ఒసంగబడెను. శ్రమదానంద్వారా గ్రామవీధిని బాగుచేసి ప్రక్కన నీరు వెళ్ళేటందుకు కాలువత్రవ్వబడెను. 100 మంది ప్రజలు ఈ ఉద్యమంలో పాల్గొనిరి. పాతర్లపాడు గ్రామంలో రెండు మైళ్ళరోడ్డు ప్రజలు నిర్మించుచున్నారు. ఈ విధముగా తిర్మలాయ పాలెం బ్లాకులో ప్రజలు ముందుకువచ్చి శ్రమదానాల ద్వారా తమ గ్రామాలను అభివృద్ధి పరచుచున్నారు.

తేయాకు ఎగుమతి

ఎక్సైజు పన్ను తగ్గింపు

న్యూఢిల్లీ, జూన్ 4

తేయాకు పరిశ్రమకు కొంత సహాయం చేయాలన్న విషయాన్ని ప్రభుత్వం కొంతకాలంగా ఆలోచిస్తున్నదనీ, అంతిమ నిర్ణయం చేసేవరకూ ప్యాకేజి టీ తయారీకి ఉపయోగించబడిన తేయాకులపై ఎక్సైజు పన్ను పౌను అర్ధణా వుండాలనీ, విదేశాలకు ఎగుమతి చేసే తేయాకు విషయంలో 100 పౌనులకు 4 రూపాయల పన్ను సగానికి తగ్గించాలనీ నిర్ణయించినదని. కేంద్ర వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటన చేసింది. ఈ సౌకర్యాలు 1958 జూన్ 1 వ తేదీ నుంచీ అమలులోకి వచ్చాయి.

నేటి ప్రపంచంలో

వజ్ర వైడూర్యములకు గాని ప్రణయగాఢలకు గాని స్థానము లేదు.

నికరమైన తెలివి శాస్త్రప్రవీణత గొప్ప అనుభవము ఇవే ముఖ్యము. మనుజుడు తన తెలివి తేటలచే ఆకాశములో విహరించుచున్నాడు. తన అనుభవ శాస్త్రవిజ్ఞానముతో అద్భుతకార్యములు చేయుచున్నాడు. ఉదాహరణము మన దేశములోని గొప్ప ప్రాజక్టు.

జగద్విఖ్యాత భాక్రానంగల్ ప్రాజక్టు భారతదేశపు గొప్ప విజ్ఞులైన మేధావులచే పూర్తిచేయబడినది. ఇదేరీతి నేడు జనతా ఆప్టీ ప్యస్ లోని అనుభవజ్ఞులు కంటి అద్దములు చేయుటలో ప్రఖ్యాతినార్జించినారు. ఎన్నిఆటంకములు వచ్చినను ఎదుర్కొన్నారు. నేడు మా స్థానము ఉన్నతస్థాయికి చేరినది. ఆంధ్రప్రదేశ్ మంత్రులు మా సేవ పొంది మా అనుభవమునకు తృప్తిచెంది మన్నన చేసిరి. మరియు తమ అమూల్య అభిప్రాయములు మా మినిట్ బుక్‌లో వ్రాసిరి మరియు మా కంటిపరీక్ష చేయు షోరూంలో గల యంత్రములుచూచి తృప్తిచెందిరి.

మీరును మంచి కంటిఅద్దముల కొరకు (40 సంవత్సరముల నుండి దేశసేవచేయు) మాసంస్థను మరువకండి.

(సం॥ మేనేజర్ ప్రకటనశాఖ)
డాక్టర్ ఎస్. ఎం. లుఖ్మాన్
(నేత్ర వైద్యనిపుణులు)
హెడ్డాఫీసు: జనతా ఆప్టిక్స్
నిజాంపాకీరోడు,
ఫోన్ నెం. 5141.
బ్రాంచి ఖరీం షోరూం
సుల్తాన్ బజార్. ఫోన్ నెం. 5877
మహిళల కొరకు మా హెడ్డాఫీసులో ప్రత్యేక పర్దాఏర్పాట్లు గలవు.

విళంబి సం॥ జ్యేష్ఠ బ॥ చవితి
తా. 8-91 ఉ.పా. గం. 10-5 వరకు.
ఉ.వ. 5-40 గం॥ 7-21 వరకు
రా. వ. 8-15 గం॥ 9-55 వరకు.
(శాలివాహన శకము: 15-9-1880)
1958 జూన్ 5 గురువారము

"అలవాట్లు"

"అలవాటులు దేహసంబంధములైనవి. మనుక హృదయములో భావన ప్రవేశింపగానే అలవాటులు వెంటనే మారిపోవును. ఒక గుహాలో పదివేల సంవత్సరముల నుండి అతి ప్రాచీనముగ అంధకారము నివాసము చేయుగాక! అక్కడకు ఒక చిన్న దీపమును తెచ్చితిమా, ఆ చీకటి అంతయు పలాయనము కావలసినదే."

—వినోబా.

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1958 జూన్ 5
గురువారము

క్షయ వ్యాధి వ్యాప్తి-కొన్ని వివరాలు

భారత వైద్య పరిశోధనా సంస్థ క్షయ వ్యాధి వ్యాప్తిని గూర్చి చేసిన పరిశోధనల ఫలితాలు యీ వ్యాధి మన దేశములో యెక్కువగా వ్యాపించుచున్నదని వెల్లడి చేయుచున్నవి. ఈవ్యాధి పరిశోధనలకు యీ సంస్థ మన దేశములోని ఢిల్లీ, కలకత్తా, మద్రాసు, త్రివేండ్రం, పాట్నా, మదన్ పల్లి అను నగరాలలో గావించినది. ఈ నగరాలు ఉత్తరము, దక్షిణము, తూర్పు, పడమరలయందు ఉన్నవి. అందుచేత యీ పరిశోధనల ఫలితాలను దేశ పరివ్యాప్తముగా తీసికొనవచ్చును. ఈ వివరాలవలన క్షయ వ్యాధి గ్రామ ప్రాంతాలలో అప్రతిబంధకముగా వ్యాపించుచున్నట్లు తెలియుచున్నది. పెద్దపెద్ద పట్టణాలలో, పారిశ్రామిక కేంద్రాలలో యీవ్యాధి తగ్గుదల లక్షణాలు యేమియును కనుపించుట లేదు. ఇందుకు బదులుగా చిన్న నగరాలలో మరియు పల్లెటూళ్ళలో యీ వ్యాధి యెక్కువగా వ్యాపించుచున్నదని వెల్లడి యగుచున్నది. పూర్వముకన్న రెండున్నర రెట్లు యీ వ్యాధి గ్రామ ప్రాంతాలలో పెరిగిపోయినదని యీ వివరాలు తెలుపుచున్నవి. ఈ పరిస్థితి ఆందోళన కలిగించునదిగా నున్నది.

ఈ మధ్య కొంతకాలము క్రింద కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ పక్షాన వెలువడిన యొక ప్రకటనలో క్షయ వ్యాధి నిరోధమును గూర్చి గడచిన పది సంవత్సరాలలో తీసికొనిన చర్యలు ప్రస్తావించబడియుండెను. వివిధ రాష్ట్రాలలో క్షయవ్యాధి చికిత్స కొరకు హాస్పిటాలులు స్థాపించబడినవనియు, అంతకు పూర్వపు హాస్పిటాలులలో చికిత్సా సౌకర్యాలు యెక్కువ చేయబడినవనియు తెలియజేయబడినది. ఇంచుమించుగా ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖ పక్షాన కూడ ఇటువంటి ప్రకటన యొకటి వెలువడి యుండెను. ఈ ప్రకటనలనుగూర్చి మేము సంపాదకీయము గా వ్యాఖ్యానించి యున్నాము. ప్రస్తుతము భారత వైద్య పరిశోధనా సంస్థ చేసిన పరిశోధనల ప్రకారము, గడచిన పది సంవత్సరాలలో క్షయ వ్యాధి నివారణ మరియు నిరోధము కొరకు తీసుకొనబడిన చర్యలు ఫలవంతము కాలేదని వెల్లడి యగుచున్నది. టీకాల ఉద్యమమును గూర్చి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పక్షాన వెలువడిన ప్రకటనలో ప్రస్తావించబడియుండెను. ఈ టీకాలు భారీ యెత్తుమీద వేయుట జరిగినదనియు, ఆంధ్ర ప్రదేశ్ లోని చాల భాగమున యీ టీకాలు వేయుట జరిగినదనియు ఇందులో ఉద్ఘాటించబడినది. కాని యీ టీకాల ఫలితాలు యెంతవరకు సంతృప్తికరముగా నున్నవి అను ప్రశ్న ప్రస్తుత భారత వైద్య సంస్థ పరిశోధనల ప్రకారము ఉదయించుచున్నది. ఈ టీకాలు ప్రయోజనకరమైనవి కావనియు, ఇందువలన వాని కలుగగలదనియు, కొందరు పెద్దలు తీవ్రముగా ఆక్షేపించినారు. ఈ ఆక్షేపణను గూర్చి జాగ్రత్తగా ఆలోచించవలసిన ఆవశ్యకత కలదని ప్రస్తుత పరిశోధనా ఫలితాలు తెలుపుచున్నవి.

క్షయ వ్యాధి నిరోధము కొరకు, తీసికొను వివిధ చర్యలతోపాటు ప్రజల జీవన ప్రమాణము పెరుగుదల మిక్కిలి అవశ్యకము. సరియైన ఆహారము, తగిన వసతి మొదలైన కనీస జీవిత సౌకర్యాలు యీనాడు మనదేశములోని అత్యధిక ప్రజానీకమునకు లోపించి యున్నవి. బహుశా, యీ లోపము క్షయ వ్యాధి వ్యాప్తికి ఒక కారణమని చెప్పవచ్చును. పెద్ద నగరాలలో, మరియు పారిశ్రామిక కేంద్రాలలో జీవన ప్రమాణము కొంత జాగుగనే యున్నప్పటికిని, నగరపు అనారోగ్యకరమైన అలవాటులు, క్షయవ్యాధికి ఒక ప్రబల కారణమని ఊహించుటకు అవకాశము కనుపించుచున్నది. పెద్ద నగరాలలో ఆహార పదార్థాలను కల్తీ చేయుట ఒక లాభదాయకమైన వ్యాపారముగా కనుపించుచున్నది. ఈ వ్యాపారము క్షయ వంటి వ్యాధుల వ్యాప్తికి చక్కగా తోడ్పడుచున్నది. అందుచేత క్షయ వ్యాధి నివారణను గూర్చి చర్యలు తీసికొనునప్పుడు యీ విషయాలను అన్నింటిని సమగ్రముగా ఆలోచించి, దేశవ్యాప్తముగా తగిన యేర్పాటులు గావించుట మిక్కిలి అవసరము. ఇప్పటి వరకు జరిగిన కృషి తగిన సత్ఫలితాలను యీయలేదని భావించుటకు భారత వైద్య సంస్థ పరిశోధనలు అవకాశము కలిగించుచున్నవి.

అంతర్గత విభేదాలే మనఓటమికి కారణం

హాకీ పోటీలో ఇండియాపై పాకిస్తాన్ గెల్పుపై నెహ్రూ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 4

నేడు పత్రికా విలేఖరుల సమావేశం జరిపిన ప్రధాని నెహ్రూనుభారత దేశం హాకీపోటీలో బంగారు పతకాన్ని పాకిస్థాన్‌కు కోల్పోయిన విషయమై వ్యాఖ్యానించవలసిందిగా ఒక విలేఖరి కోరగా పాకిస్థాన్ జట్టు మరింత నైపుణ్యం చూపినందున వారిని అభినందించవలసిందేనన్నారు.

టోక్యోలో యిటీవల జరిగిన ఆటల పోటీలను ప్రస్తావించి ఇండియా గెలుపొందాలని మనం కోరడం సహజం. కాని మరో మంచిజట్టు గెలుపొందితే మనం ఆమోదించాలి.

మన హాకీజట్టులో అంతర్గత విభేదాలు ఎక్కువగా ఉన్నవనీ అందువలననే ఎంతమంచి జట్టుఅయినా ఓడిపోక తప్పలేదనీ నెహ్రూ అన్నారు.

ప్రభుత్వం ఉద్దేశించే భూసంస్కరణలు

రాష్ట్ర పి. ఎస్. పి. కార్యవర్గం విమర్శ

హైదరాబాద్, జూన్ 4

ఇక్కడ రెండురోజులపాటు సమావేశమైన రాష్ట్ర ప్రజా సోషలిస్టు పార్టీ కార్యవర్గం ప్రభుత్వంఉద్దేశిస్తున్న భూసంస్కరణల తీవ్రంగా విమర్శించినది. ఆంధ్రప్రదేశ్ పి. ఎస్. పి. లైడర్ మన్ ఎస్. వి. గిరి ఈ సమావేశాలకు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర పి. ఎస్. పి కార్యవర్గం ప్రభుత్వం రు. 54 వందల సాలీనా ఆదాయంగల భూమిని గరిష్ఠ ప్రమాణంగా నిర్ణయించనుండటం భూములు లేని రైతాంగాన్ని మోసంచేయడమేనని ఈ పరిమితిని నిర్ణయించడంవల్ల భూములు లేనివారికి పంచుటకు మిగులు భూమి అంటూ ఉండబోదని ప్లానింగ్ కమీషన్ సూచించినటులు సాలీనారు. 36 వందల నికరాదాయంగల భూమిని గరిష్ఠ భూవసతిగా నిర్ణయించాలని ఒక తీర్మానంద్వారా కోరారు.

ప్రభుత్వం ప్లానింగ్ కమీషన్ నిర్ణయించిన పరిమితిని అనుసరించకపోతే ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించవలసి రాగలదని ఈ కార్యవర్గం హెచ్చరించినది.

రాయలసీమ జిల్లాలు తెలంగాణాలోని కొన్ని ప్రాంతాలలో ఏర్పడిన కాటక పరిస్థితుల పి. ఎస్. పి. కార్యవర్గం సమీక్షించి ప్రభుత్వం ఈ స్థలాలలో శిస్తు రెమిషన్ ఇవ్వాలని చౌకధాన్యపు దుకాణాల ఏర్పరచాలని కోరినది.

ఇంకా ఈకార్యవర్గం స్థానికసంస్థల నియోజక వర్గాలనుండి ఎగువ సభకు నిలబడుతున్న జి. సి. వెంకన్న (రాయలసీమ) సి మాధవరెడ్డి (ఉత్తర తెలంగాణా) ప్రతాపలింగం (తెలంగాణా దక్షిణ)ల బలపరచవలసినదిగా ప్రజల కోరినది.

విశాఖపట్టణంలో నావిక శిక్షణ

మద్రాసు, జూన్ 4

విశాఖపట్నంలోని "మేఖల" అనే శిక్షణ నౌకపై నావిక శిక్షణ నిమిత్తం కొందరు అభ్యర్థులను ఎన్నిక చేయడం అవుతుంది. వ్యాపార నౌకాశాఖ ప్రధానాధికారి మద్రాసులోని పాత హైకోర్టు భవనంలోని తన కార్యాలయంలో జూన్ 9 వ తేదీ ఉదయము 10 గంటలకు ఈ ఎన్నిక చేస్తారు. అభ్యర్థులు 18-25 ఏళ్ళ లోపువయస్సు గలవారై ఉండాలి. ఎత్తు 5 అడుగులు, బరువు 105 పౌన్లుఉండాలి. 80 అంగుళాల ఛాతీ (ఊపిరి పీల్చినప్పుడు 82 అంగుళాలు) కల్గినవారై ఉండాలి.

మద్రాసు వెలువలి నుంచి వచ్చే అభ్యర్థులు ఇంటర్వ్యూకుస్వంతఖర్చుపై రావలసి ఉంటుంది.

తాత్కాలిక పరాజయం

ఉపఎన్నికల ఫలితాలపై ప్రధాని నెహ్రూ వ్యాఖ్య

న్యూఢిల్లీ, జూన్ 4

తేలికొళం, గుర్గాం ఉపఎన్నికలలో కాంగ్రెసు పరాజయం పొందడాన్ని గురించి వ్యాఖ్యానించవలసిందిగా నేటి విలేఖరుల గోష్ఠిలో ప్రధాని నెహ్రూను కోరగా అవి "తాత్కాలికమైన పరాజయాలు" అని అన్నారు.

"పరాజయానికి ఎప్పుడూ కారణాలుంటాయి. వాటిని గ్రహించి మళ్ళీ ఆలోపాలు జరగకుండా జాగ్రత్త పడాలి. ఆ ఫలితాలు చూసి ఉద్రేకపడరాదు" అని నెహ్రూఅన్నారు.

బెంగ్లూర్-సేలం మధ్య మీటర్ గేజి లైను

చేయబడగలదని కేంద్ర రైల్వేల డిప్యూటీ మంత్రి వెల్లడి

బెంగ్లూర్, జూన్ 4

సేలం—బెంగ్లూర్ల మధ్య మీటర్ గేజి లైను చేయబడగలదని కేంద్ర రైల్వేల డిప్యూటీ మంత్రి ఎస్.వి. రామస్వామి ఇక్కడ సూచించారు. ఈ కొత్తలైను ఉక్కు మరియు ముడి మాంగనీస్‌ను జపానుకు సరఫరాచేయడంలో దోహదకారి కాగలదని వీరన్నారు.

—...

ఏలూరు జనపనార మిల్లు

పనివారల సమ్మె

హైద్రాబాద్, జూన్ 4

ఏలూరులోగల శ్రీకృష్ణ జ్యూటు మిల్లులో పనిచేయు 1987 మంది కార్మికులు నిన్నటినుండి పనిమానివేశారు.

1957 సంవత్సరపు బోనసు మరికొన్ని డిమాండ్ల పురస్కరించుకొని ఈసమ్మె మొదలు పెట్టబడినది.

కోయంబత్తూరులో పారిశ్రామిక ఉత్పత్తుల పెంపుదల

న్యూఢిల్లీ, జూన్ 4

కోయంబత్తూర్‌లో పారిశ్రామిక ఉత్పత్తుల పెంపుదల ప్రాజెక్టు ప్రత్యక్ష ప్రాముఖ్యంగల అనేక ప్రయోజనాలను సాధించినది. కోయంబత్తూర్‌లోని పాలక వ్యవహారాల సంస్థ ఆధ్వర్యాన ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేయబడింది. కేంద్ర కార్మిక, ఉద్యోగ సాధక వ్యవహారాల మంత్రిత్వశాఖకు చెందిన ఉత్తర్వుల పెంపుదల కేంద్రం వారు 1957 మార్చి—మే నెలలలో దీనిని నిర్వహించారు. ఈ కార్యక్రమంతో పనిచేస్తున్న 11 సంస్థలలోను 7 పత్రపు మిల్లులు. పని పరిశీలన విషయంలో పాలక శాఖలోని కొంత మందికి 7 వారాల తీవ్రతరమైనశిక్షణ ఏర్పాటు చేయబడింది.

—...

భారతదేశంలో వర్ణవిచక్షణ?

వివాహ సందర్భంలోనే ఆప్రశ్న తలెత్తుతుందని నెహ్రూ ఛలోక్తి

న్యూఢిల్లీ, జూన్ 4

భారతదేశంలో వర్ణవిచక్షణ గురించి ఒక బొంబాయి వారపత్రికలోవచ్చిన నివేదికను నేడు విలేఖరుల గోష్ఠిలో ప్రధానినెహ్రూ దృష్టికి తీసుకొనిరాగా అవన్నీ గోరంతలు కొండంతలుగా చేయబడినట్టివని ఆయనన్నారు. "వివాహ మార్కెట్‌లో రంగు ఆస్తిగా పరిగణించబడుతుందని ఒకసారి నేనువింటుంటాను" అని నవ్వుతూ నెహ్రూ అన్నారు.

ఆబొంబాయి పత్రిక ఇండియాలో వర్ణ విచక్షణ మిక్కుటంగా ఉన్నదనీ, నల్లనివారికి ఉద్యోగాలు దొరకడం కష్టమౌతున్నదనీ వ్రాసింది.

—...

ఖనిజాల అభివృద్ధి చట్టం

న్యూఢిల్లీ, జూన్ 4

గనుల, ఖనిజాల (క్రమబద్ధం, అభివృద్ధి) చట్టం, ఈనెల మొదటి తేదీ నుంచి అమలులోకి వచ్చింది.

ప్రభుత్వ స్వాధీనంలో ఉన్న ప్రదేశంలోనైనా ఖనిజాలకోసం గనితవ్వకం కార్యక్రమాలు నిర్వహించేందుకు ఈ చట్టం కేంద్ర ప్రభుత్వానికధికారాన్నిస్తోంది.

చిన్నరకం ఖనిజాల అన్వేషణకు సంబంధించిన నియమావళిని రూపొందించేందుకు కూడా యీచట్టం రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా అధికారాన్నిస్తోంది.

బొగ్గుగనులకు తప్ప యితర గనుల తవ్వకానికి సంబంధించిన కవుళ్ళకు (1949 ఆక్టోబరు 25వ తేదీలోగా మంజూరు చేయబడినవి) యీచట్ట నిబంధనలు వర్తిస్తాయి

గుర్గాం ఎన్నికలో ఓటమి

కాంగ్రెసు హైకమాండ్ దృష్టిలో

కొత్తఢిల్లీ, జూన్ 4

గుర్గాం పార్లమెంటరీ నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోవడం హైకమాండ్‌కు ఒక షాక్ గా తగిలినదని ఇక్కడి రాజకీయ పరిశీలకులు అంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి గూర్చి కాంగ్రెసు అధ్యక్షులు ఢేబర్ ప్రధాని నెహ్రూతో చర్చించారు.

తర్వాత ఢేబర్ పంజాబ్ కాంగ్రెస్ నాయకుడు గురుముఖ్ సింగ్ ముసాఫిర్‌ను కలిశారు.

వీరనారివలె విజృంభించిన పనిత

దోపిడి దొంగలతో పోరాటం

ఝున్సీ, జూన్ 4

ఝున్సీ లక్ష్మీబాయి వీరత్వం యింకా గ్రామీణ ప్రాంతాలలో ఉన్నట్లు ఒక ఉదంతం తెలియజేస్తున్నది.

ఇక్కడికి 70 మైళ్ళ దూరంలో నున్న చిల్లా గ్రామంలో ఒక రాత్రి దోపిడి దొంగలు ఒక యింటిలో ప్రవేశించి యింటి యజమానిని కొట్టి యజమానురాలి ఆభరణాలను తొలగించారు. తన భర్తను కొట్టవలదని ఆమె ప్రార్థించినా వారు వినక ఆమెను తూలనాడారు. అది సహించలేక ఆమె ఉద్రేకంతో వారిపైబడి అందొకరిని వెనుకనుండి గట్టిగా పట్టుకొని సహాయానికై కేకలు వేసింది. వెంటనే గ్రామస్థులువచ్చి దోపిడి దొంగల్ని చుట్టుముట్టారు. వారు పరారి అయిపోయారు.

కన్నశిశువు హత్యకు యావజ్జీవ శిక్ష

బూడాన్, జూన్ 4

దరోతీ అనే 17 సంవత్సరాల పెండ్లికాని బాలికకు శిశుహత్యా నేరంపై సివిల్ మరియు సెషన్స్‌జడ్జి ఇంద్ర సింగ్ యావజ్జీవ కారాగార శిక్ష విధించారు

ఆమె తనకు అక్రమంగా జన్మించిన శిశువును హత్యచేసినట్లు చెప్పబడుతున్నది.

ట్యునీషియా కలహాలు

భద్రతామండలి అధ్యక్షునికి ట్యునీషియా ప్రతినిధివర్గపు లేఖ

యునైటెడ్ నేషన్సు, జూన్ 4

యునైటెడ్ నేషన్సులోని ట్యునీషియా ప్రతినిధి వర్గం నేడు భద్రతామండలి అధ్యక్షుడికి వ్రాసిన మొదటి లేఖలో మే19,28న జరిగినదానిలో కలహాల వివరాలు పేర్కొన్నారు. వారు దీనికి అంతటికీ ఫ్రాన్సు చే శాంతత అని స్పష్టంగా తెల్పారు. వారు జూన్ 2 న వ్రాసిన రెండవలేఖలో ఒక పెద్ద కలహం ఉత్తర రెమెడా లో ఆనాటి సాయంత్రంకూడా సాగుతోందని పేర్కొన్నారు.

ముందు ట్యునీషియన్ యిన్ఫర్మేషన్ వారిచే ప్రచురించబడిన వార్త నిజంకాదంటూ ట్యునీషియాలోని ఫ్రెంచి అధికారులు ఖండించారు.

లేని పోని ఆరోపణలు చేసే వారు నష్టపడక తప్పదు

కైరన్‌పై చేయబడిన ఆరోపణల్ని ప్రస్తావించి ప్రధాని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 4

తమ నాయకుడుగా ప్రతాప్‌సింగ్ కైరన్ ఉండాలో లేక కొత్త నాయకుడు కావాలో నిర్ణయించుకొనే హక్కును కాంగ్రెసు అధిష్ఠాన వర్గం పంజాబ్ కాంగ్రెసు శాసనసభా పార్టీకి యిచ్చినదని ప్రధాని నెహ్రూ నేడు విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

వారు శ్రీ కైరన్‌నే కోరితే అది మంచిదే లేకపోతే వారు మరోకరిని ఎన్నుకోవలసి ఉంటుందని నెహ్రూ అన్నారు.

కైరన్‌పై ఆరోపణల విషయమై అధిష్ఠాన వర్గంవారి తీర్పునుప్రస్తావించి "అట్టి పిల్ల చేష్టలతో కూడిన ఆరోపణల్ని ఎప్పుడూ చూడలేదు. అలాంటి ఆరోపణలు చేసేవారు చివరకు నష్టపడవలసి వస్తుంది" అని నెహ్రూ అన్నారు.

అధిష్ఠాన వర్గం వారి తీర్పులో తప్పేమీ లేదన్నారు. ఈ తీర్పుకు సంబంధించినంవరకూ కైరన్ రాజీనామా యివ్వాలని ఎక్కడాలేదన్నారు. నిజానికి కైరన్ బోర్డుకు తన రాజీనామానుఅందజేశారు- కానిపార్టీయే దానిని నిర్ణయించాలని పార్లమెంటరీ బోర్డు ఆరోపించినది.

కైరన్ భార్య ఒక గ్రామంలోని జిల్లా బోర్డు పాఠశాలలో పనిచేస్తున్నట్లు దీర్ఘ కాలిక మెడికల్ సెలవులో ఉండి అనేక సంవత్సరాల క్రితం తీసుకొన్న విషయం ఏమిటని ఒక విలేకరి ప్రశ్నించగా నెహ్రూ జవాబు చెప్పలేదు.

హిందీ ఉద్యమంలో ఏ ఉద్యోగి తాలూకు వారైనా పాల్గొంటేవారు తొలగించబడుతారని కైరన్ ప్రకటించారని తన సంబంధాల విషయమై ఈ సూత్రం వర్తింపచేటట్లు ఎందుకుచేయలేదనీ ఒక విలేఖరి ప్రశ్నించాడు.

దురదృష్ట వశాత్తూ ఒకోసారి ఉన్నత పదవిలోనున్న వ్యక్తి బంధువులనుండి యిట్టి యిబ్బందిని ఎదుర్కోవలసి వస్తుందన్నారు. అది తనకు చలచికాకును కల్గించే విషయమే అయినా వారి తలలు తీయలేముకదా అని నెహ్రూ అన్నారు, గాంధీజీ కూడ యీ యిబ్బందినుండి తప్పించుకోలేక పోయారు- ఆయన చికాకుకు ఆయన కుమారులే కారణమయ్యారు-

ఒక విలేఖరి: ఒక కుమారుడేనండి-

జనన మరణాల రిజిస్ట్రేషన్

హైదరాబాద్, జూన్ 4

జనన మరణాల రిజిస్ట్రారు విధులను నిర్వహించుటకు ఆయా వార్డులలోగల సీనియర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు హైద్రాబాద్ మునిసిపల్ కమీషనర్ అధికారం యిచ్చారు. వార్డు కార్యాలయాలకు ప్రజలువచ్చి జనన మరణాలు రిజిస్టరు చేయించుకోవచ్చు.

ఇండియా-పాకిస్తాన్ దౌత్య సంబంధాలు

తెగదెంపుల ఆలోచన తమకులేదని పాక్ ప్రధాని వివరణ

పెషావర్, జూన్ 4

కాశ్మీర్ సమస్యపైభారత ప్రభుత్వ విధానం ఎలాఉన్నప్పటికి ఉభయ దేశాలమధ్య దౌత్య సంబంధాలు తెగదెంపులు చేసుకోనబడవని ప్రధాని ఫెరోజ్ ఖాన్ నూన్ అన్నారు.

ఇక్కడ పత్రికా ప్రతినిధులతో ఉభయదేశాలమధ్య దౌత్యసంబంధాల తెగదెంపులు మంచికన్నా ఎక్కువ కీడును కలిగించగలవన్నారు. ఈసందర్భంలో ఒక ఉదాహరణగా కొరియా యుద్ధం జరుగుచున్నప్పుడు రెండు వ్యతిరేక పక్షాలకు చెందిన యునైటెడ్ స్టేట్సు రష్యాలు దౌత్య సంబంధాల తెగదెంపులు చేసుకోక యథాప్రకారంగానే కొనసాగించినవని వివరించారు నూన్.

పాకిస్థాన్ అఫ్గానిస్థాన్‌ను సన్నిహిత రాజ్యంగా భావించడంలేదని దానికి పరుకుల రవాణాకు సౌకర్యాల మాత్రమే కల్పించినదని అన్నారు పాకిస్థాన్ ప్రధాని.

—...

భూకమతాల ఏకీకరణ

ఆహారమంత్రిత్వ శాఖచే కరపత్రం ప్రచురణ

న్యూఢిల్లీ, జూన్ 4

భూకమతాల ఏకీకరణవల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన ఆర్థికగణాంక శాఖ డైరెక్టరు కార్యాలయం, ఒక కరపత్రాన్ని ప్రచురించింది. ఈపుస్తకం మొదటిసారిగా 1950 సంవత్సరంలోనే వెలువడింది. అయితే ఆ తర్వాత వివిధరాష్ట్రాలలో యీవిషయానికి సంబంధించి కొత్త కొత్తశాసనాలు అమలులోకి రావడంవల్ల, ఆశాసనాలన్నిటినీ చేర్చి యీసారి ఆ కార్యాలయం ఆకరపత్రపు రెండవ ముద్రణను వెలువరించింది.

రు. 50 లక్షల విదేశ మారక ద్రవ్యం మిగులు

న్యూస్ ప్రింట్ దిగుమతి లైసెన్సింగు విధానంవల్ల

న్యూఢిల్లీ, జూన్ 4

న్యూస్ ప్రింట్ దిగుమతికి లైసెన్సులను మంజూరుచేయడంలో కొత్తపద్ధతి అవలంబించడం కారణంగా 1957 అక్టోబరు నుంచి 1958 మార్చి వరకూ గల లైసెన్సింగు కాలంలో దాదాపు 50 లక్షల రూ. ల విలువైన విదేశ మారక ద్రవ్యం ఆదా అయింది.

సమీక్షా కాలంలో అన్ని వార్తా పత్రికల న్యూస్ ప్రింటు అవసరాలను వీలైనంత వరకు సమంజసమైన పద్ధతిలో తీర్చడం జరిగింది.

—...

నెహ్రూ విదేశాలకు యిప్పుడే వెళ్ళరు

న్యూఢిల్లీ, జూన్ 4

తాను విదేశాలకు—ముఖ్యంగా యుగోస్లేవియా లేక యితర దేశానికి-వెళ్ళే ప్రతిపాదనలేదని ప్రధాని నెహ్రూ నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

ప్రధానమంత్రి జాతీయ సహాయనిధి

న్యూఢిల్లీ, జూన్ 4

ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధికి 1958 జనవరి 1 లగాయతు మార్చి 31 వ తేదీ వరకు మొత్తము 54,774-22 రూపాయలు జమకట్టబడింది.

జర్మనీ ఫెడరల్ రిపబ్లిక్ ప్రభుత్వం 11,808 రూపాయలవిరాళం ఇచ్చింది. పశ్చిమ జర్మనీలోని భారతీయ సమాచార కార్యాలయంద్వారా 1,284-17 రూపాయలు విరాళాలు అందాయి. కలకత్తాలోని బాటాచెప్పుల కంపెనీ 20,000 రూపాయలు విరాళం యిచ్చింది.

పారిశ్రామిక వివాదాలు

హైద్రాబాద్, జూన్ 4

హైద్రాబాదు సుల్తాన్‌బజార్‌లోని బట్టల వర్తకుడు, తుంగా సత్యయ్యకూ, అక్కడి కార్మికుడు శ్రీ పసుపుల సుబ్బయ్యకూ మధ్య, సుబ్బయ్యను పనినుండి తీసివేసిన ఫలితంగా ఏర్పడిన పారిశ్రామిక వివాదం పరిష్కారము నిమిత్తం హైద్రాబాద్ లేబరు కోర్టుకు నివేదించబడింది.

విశాఖపట్టణంలోని డి. సి. థిమాన్ బ్రదర్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వారికి, పనివారికి మధ్య లాకవుట్ విషయంలో ఏర్పడిన వివాదం గుంటూరు లేబర్ కోర్టుకు నివేదించబడింది.

బౌద్ధయుగంనాటి నాగరికత

ఉజ్జయినీ ప్రాంతంలో పరిశోధనలు

కొత్తఢిల్లీ, జూన్ 4

క్రీ. పూ. 500 సంవత్సరాలనాటి నుంచి మాల్వాలో ముస్లిం పాలన ప్రారంభమయ్యే వరకూ భారతదేశంలో విభిన్న లక్షణాలుగల నాలుగు నాగరకతలు వర్ధిల్లినట్లు ఉజ్జయినిలో గల గుట్టల ప్రాంతంలో ఇటీవల నిర్వహించబడిన చారిత్రక పరిశోధనలను బట్టి తెలుస్తోంది.

భారత ప్రభుత్వ పురావస్తుశాఖ నిరుడు యీ పరిశోధనలను నిర్వహించింది. బుద్ధుని కాలంలో అవంతీ రాజ్యానికి ఉజ్జయిని రాజధాని, అత్యంత భయంకరుడూ బలశాలి అయిన ప్రద్యోతనరాజు ఆ రాజ్యాన్ని పరిపాలించేవాడు. అప్పటి సంగతులేన్నో ఈ పరిశోధనలవల్ల తెలియవచ్చాయి.

బ్రాహ్మీలిపిలో చెక్కబడిన అక్షరాలుగల ఒక దంతపు ముద్రిక,కొన్ని పెట్టెలు యీసందర్భంలో దొరికాయి. ఆ ముద్రికపై "గోతాజా సతి సకాస" అన్న అక్షరాలు బ్రాహ్మీ లిపిలో చెక్కబడ్డాయి. అది క్రీ. పూ. మూడు, రెండు శతాబ్దాలనాటిదని తెలుస్తోంది.

నాటి ప్రజలు మట్టితో గుడిసెలు చేసుకొని నివసించేవారు. గోడలూ, నేలకూడామట్ట

4 వ సంయుక్త వారము
జూ పి టర్స్
“ ఉత్తమ ఇల్లాలు ”
తెలుగు

తారాగణం: జెమినీగణేశన్. కె. సావిత్రి, జి వరలక్ష్మి, ఎమ్. సరోజ & ఇ. వి. సరోజ.
మి న ర్వా రహత్ మహల్
సికిం ద్రా బా ద్. హై ద్రా బా ద్.
క మ ల్ - హై ద్రా బా ద్.
మరియు హనుమాన్ - రాయ్‌చూర్.
(Cima) రా జ శ్రీ వి డు ద ల.

శి వ వా ర ము
ముక్తి ఫిలిమ్స్ వారి
సౌరాట్ చంద్రగుప్త
తా॥ భారత్‌భూషణ్ - నిరూపరాయ్ - లలితపవార్ - బి. యం. వ్యాస్
దర్శకత్వం: బాబుభాయ్ మిస్త్రి.
సంగీతము: కళ్యాణ్‌జి విర్జి.
చిత్రటాకీస్ - సికింద్రాబాద్.
Trupix శ్రీ సిని కార్పొరేషన్ విడుదల

23 వ సంయుక్త వారం
ఫిల్మిస్థాన్ వారి
‘తుమ్‌సా నహీ దేఖ్’
(హిం ది)
తా॥ షమ్మికపూర్, అమితా, ప్రాణ్, బి. యం. వ్యాస్.
సంగీతం:- ఓ. పి. నాయర్.
ది ల్ షా ద్ - హై ద్రా బా ద్.
(CIMA) ఫిల్మిస్థాన్ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్.

రే డి యో

హై ద్రా బా ద్

405.4 మీటర్లు (740 కిలోసై)

శుక్రవారం, జూన్ 6

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ). 7-00 తె-వా, 7-15ఎమ్.ఎస్. సుబ్రహ్మణ్యం 7-45 క-వా, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 కవ్వాలి (భ), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 భజన్, గీత్ (భ). 12-50 మ-వా, 1-00 స్త్రీ సంసార్ (ఉర్దూ) 1-45 వాద్య సంగీత్ (భ). 1-50 తె-వా, 2-00 సుగమ సంగీతము (భ), 2-10 ఉ-వా, 2-20 సుగమ్ సంగీత్ (భ), 2-30 వా తా వ ర ణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ, 7-00 తె-వా, 7-15 గ్రామసీమ 7-30 బింబమూరి వరదరాజ అయ్యంగార్ 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 గీతావళి 9-50 గాంధీ చర్చ 10-00 ప్రభాకాళి: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

వి జ య వా డ

357.1 మీటర్లు (840 కిలోసై)

ఉ॥ 6-30 భు ప్రో ద యం, 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని (ఎ-రి), పురుష సూక్తం, శ్రీ సూక్తం, శ్రీ వెంకటేశ్వర గద్యం పి. వి. అనంతశయనం అయ్యంగార్ టి. టి. సుందరవరద కాశాచారి ఎమ్. ఎస్. యజ్ఞేశ్వర ఘనపాఠి 7-00 తె-వా. 7-15 సుసర్ల శివరామ్ 7-40 గాంధీ చర్చ: భ జ నా వ ళి 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 ఆకాశవాణి రికార్డులు, 1-30 ఫిల్మ్ గీ తా లు (భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా. 7-15 గ్రామస్థుల కార్య క్ర మ ము, 7-30 బింబమూరి వరదరాజ అయ్యంగార్ (హై ద్రా బా ద్ నుం డి రిలే), 9-00 ఆం-వా, 9-15 విశ్వాసం నాటిక రచన: నీలంరాజు శ్రీనివాసరావు 9-30 సుగమ్ సంగీతము: ఇవటూరి ఇందిర 9-50 సుసర్ల శివరామ్ 10-30 వా తా వ ర ణ సూచన, ప్రసార సమాప్తి.

శ్రీమిర్జాఅలీబేగ్ హెచ్.ఎస్.సి. పరీక్షలలో ప్రథమునిగా వచ్చిన వారికి రు. 25 బహుమానంగాయిస్తారని ప్రచురింపబడిన వార్త నిజంకాదంటూ యివ్వాళ వారు ఒక ప్రకటన చేశారు.

రెండోసారి విశ్రాంతికి యిప్పుడే వెళ్ళను

పనుల తొందరవలన వాయిదా వేసుకొన్నానని నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 5

తన విశ్రాంతిలోని రెండవ దశను ప్రస్తుతానికి వాయిదా వేసుకొన్నానని ప్రధాని నెహ్రూ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో అన్నారు.

అసలు ఎట్లుండి బయలుదేరి మళ్ళీ విశ్రాంతి నిమిత్తం వెళ్ళాలనుకొన్నాననీ, కాని కాశ్మీరు ఆలా వెళ్ళే ముందు చేయవలసిన పని చాల ఉన్నందున యిప్పుడే విశ్రాంతికి వెళ్ళలేననీ నెహ్రూ అన్నారు.

అయితే విశ్రాంతికి వెళ్ళలేననీ నెహ్రూ అన్నారు.

అయితే విశ్రాంతికి వెళ్ళే ప్రతిపాదనను రద్దుచేసుకోలేదనీ, వాయిదా మాత్రమే వేసుకొన్నాననీ, ఎప్పుడు వెళ్ళేదీ తరువాత నిర్ణయించుకొంటాననీ ఒక విలేఖరికు జవాబిస్తూ నెహ్రూ అన్నారు.

మీరు పరిష్కరించవలసిన సమస్య లేవి? అని ప్రశ్నించగా నిర్దిష్టమైన సమస్యలేమీ లేవనీ ఆర్థిక పరిస్థితి మున్నగు మా మూలు సమస్యలే ఉన్నాయనీ నెహ్రూ అన్నారు. ఇతర మంత్రులు కూడ యిక్కడ ఉన్నారు. ఒకరి కొకరు కలుసుకోవాలి. తాను లేని కాలంలో పని నిల్వపడి పోయిందనీ, యితర ప్రభుత్వాలనుండి వచ్చిన లేఖలకు జవాబులివ్వాలనీకూడ నెహ్రూ అన్నారు.

శ్రీ పైడా వెంకటనారాయణ

ఎగువసభకు ప్రజాపార్టీ అభ్యర్థిగా నిర్ణయం

విజయవాడ, జూన్ 4

ఆంధ్ర ప్రజా పార్టీ కార్యవర్గం, శాసన సభ్యుల సమావేశం జూన్ 1 వ తేదీన విజయవాడలో జరిగినప్పుడు అసెంబ్లీనుండి ఎగువసభకు జరిగే ఎన్నికలలో పార్టీ అభ్యర్థిగా రాజ్య సభ మాజీ సభ్యులు శ్రీ పైడా వెంకట నారాయణ (కాకినాడ)ను నిర్ణయించింది.

విజయవాడ మునిసిపాలిటీ మాజీ చైర్మన్ డా॥ టి. వి. ఎస్. చలపతి రావు క్లినిక్‌లో జరిగిన ఈ సమావేశానికి పార్టీ ప్రముఖులంతా హాజరైనారు.

శ్రీ పైడా వెంకట నారాయణ జమీందారు గారిని పార్టీ సభ్యులేగాక మరి కొందరు స్వతంత్ర సభ్యులుకూడ బలపరుస్తున్నట్లు తెలుస్తున్నది.

ఆగస్టులో పార్టీ మహాసభ

ప్రజాపార్టీ మహాసభను ఆగస్టు మొదటి వారంలో విజయవాడలో జరపాలనికూడ పార్టీ అధ్యక్షుడు శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డి అధ్యక్షతలో జరిగిన ఈ సమావేశం నిర్ణయించినది.

రాక్షసి బొగ్గు అవసరాల పరిశీలన

భారత ప్రభుత్వంచే కమిటి నియామకం

న్యూఢిల్లీ, జూన్ 4

దేశంలో రాక్షసి బొగ్గు అవసరాలను పునః పరిశీలించే నిమిత్తం భారత ప్రభుత్వం ఒకకమిటీని నియమించింది.

1962 వ సంవత్సరం నాటికి దేశానికి ఎంత మొత్తం రాక్షసి బొగ్గు అవసరమౌతుందనేవిషయాన్ని పరిశీలించి, అందుకు తగినట్లుగాఉత్పత్తిని పెంపొందించే నిమిత్తం తీసుకోదగు చర్యలను యీ సంఘం సిఫార్సు చేస్తుంది.

ఇప్పుడు దేశంలో పని చేస్తున్న రాక్షసి బొగ్గు కర్మాగారాలను విస్తృతం చేయడంద్వారా గాని లేదా కొత్త కేంద్రాలను స్థాపించడంద్వారా గాని, లేదా యీ రెండు కార్యక్రమాలను సమన్వయ పరచడంద్వారా గాని ఉత్పత్తిని పెంపొందించేందుకు యీ కమిటీ కొన్ని సూచనలు చేస్తుంది.

బొగ్గు శాఖ కంట్రోలరు శ్రీ సి. యం. నాయక్, యీ కమిటీకి అధ్యక్షులు. కేంద్ర వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వ శాఖలో పారిశ్రామిక విభాగం సలహాదారు డాక్టర్ జి. పి. శానే, కేంద్ర ఇనుము, ఉక్కు శాఖ ఉప కార్యదర్శి, శ్రీ కె. ఎస్. రఘుపతి, తూర్పు మండల రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ పి. సి. మాత్యూలు యీ కమిటీలో సభ్యులు.

ఈ కమిటీ ప్రధాన కార్యాలయం కలకత్తాలో ఉంటుంది. నాల్గు నెలలలో యీ కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి అందజేయవలసి ఉంది.

దేశంలో లభించగల వంట చెరుకు మొత్తాన్ని గణించి ఆ వంట చెరుకు వృథాపోకుండా పూర్తిగా సద్వినియోగమయేటట్లు చూసేందుకుగాను భారత ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది. ఈ సంఘానికి భారత ప్రభుత్వ బొగ్గు కంట్రోలరు అధ్యక్షులు.

హిందుస్థాన్ యంత్ర పరికరాలఫ్యాక్టరీ

యంత్ర పరికరాల ధరల తగ్గింపు

బెంగ్లూరు, జూన్ 4

హిందూస్తాన్ యంత్ర పరికరాల సంస్థ చేసిన ప్రకటనను బట్టి, ఆసంస్థలో ఉత్పత్తిఅయే యంత్ర పరికరాలధరలు చాల వరకు తగ్గించి చేయబడ్డాయని తెలుస్తున్నది.

ఇదివరకూ 36,000 రూపాయలకు అమ్ముతున్న 1000 మిల్లిమీటర్ల లేత్ ధర ఇప్పుడు 29,500 రూపాయలకు తగ్గించారు. జూన్ 1వ తేదీ నుంచి తీసుకొన్న ఆర్డర్లన్నిటి విషయంలో ఈ తగ్గింపు వర్తిస్తుంది.

1956 మే లో ఫ్యాక్టరీలు ఉత్పత్తి ప్రారంభించిన తొలి రోజుల్లో లేత్ ధర 80,000 రూపాయలుగా నిర్ణయించబడింది. దిగుమతి చేసిన స్విస్ లేత్ ధర ఆ రోజుల్లో 40,500 రూపాయలు ఉండేది. అయితే నిరుడు జూన్ 1 నుంచి లేత్ ధర 36,000 రూపాయలకు తగ్గించారు.

1500 మిల్లి మీటర్ల లేత్‌లు, 6 కాల మిల్లింగు యంత్రాల ధరలు కూడా తగ్గించారు అంటే వీటిని ఇదేనాణ్యం గల దిగుమతి చేసిన విదేశీ యంత్రాల కన్నా కొంత చౌకగా అమ్ముతున్నవన్నమాట.

యంత్రాల ఉత్పత్తి వ్యయం బాగా తగ్గినందున ఈ ధరల తగ్గింపు సాధ్యమైంది. ఫ్యాక్టరీలో ఉత్పత్తి రేటు నిరుటి రేటుకన్నా మూడింతలుపెంచి.

వివిధ రాష్ట్రాల ప్రజలమధ్య సామరస్యం

రాష్ట్రాల పునర్ నిర్మాణం, ప్రాంతీయ మండలుల ఏర్పాటు తర్వాత పెరిగినదని

శ్రీ సంజీవరెడ్డి

బెంగ్లూర్, జూన్ 4

రాష్ట్రాల పునర్ నిర్మాణం మరియు ప్రాంతీయ మండలుల ఏర్పాటు తరువాత ప్రజలమధ్య సుహృద్భావ సామరస్యాలు పెరిగినవని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ఇక్కడ అభిప్రాయపడినారు.

దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో పాల్గొన్న తర్వాత ఊటీనుండి ఇక్కడికివచ్చి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఇంకా తమ రాష్ట్రానికి సంబంధించిన కొన్ని సరిహద్దు సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని అన్నారు. ఇట్టి సమస్యల పరస్పరం సంప్రదింపుల ద్వారా పరిష్కరించుకోవచ్చునని సూచించారు. దక్షిణ ప్రాంతీయ మండలి ప్రస్తుత సమావేశంలో ఈ అంశం చర్చకు తేలలేదన్నారు. దక్షిణ ప్రాంతీయ మండలికి ఒకేపోలీస్ సిబ్బంది ఏర్పాటుగూర్చి స్పెషల్ కమిటీ రిపోర్టు ఇంకా పరిశీలింపబడవలసి ఉన్నదన్నారు.

భారతదేశంలో మిశ్రమ జాతి పత్తి తయారీ

సూరత్ కేంద్రం సాధించిన విజయం

బొంబాయి, జూన్ 4

ఆసియాదేశాల పత్తిరకాలను అమెరికన్ పత్తి రకాలతో మిశ్రమజాతి పత్తిని తయారుచేయడానికి సూరత్‌లోని పత్తిపరిశోధనా కేంద్రంవారు తొలిసారిగా ఒక పద్ధతిని కనుగొన్నారని కేంద్ర పత్తిసంఘం వెల్లడించింది.

ఈ మిశ్రమ జాతిపత్తి అమెరికా పత్తి యొక్క పొడుగు పింజల లక్షణాన్ని ఆసియాదేశాల పత్తికి వుండేగట్టితనాన్ని కలిగివుండడమేగాక తెగుళ్ళ నిరోధకశక్తిని కూడా కలిగివున్నది. ఈ రకాలపత్తి 1954-55లో 40,000 బేళ్లు, 1955-56లో 1,20,000 బేళ్ళు ఉత్పత్తి అయింది.

చేతితయారీ వస్తువుల ఉత్పత్తి

కేంద్ర ప్రభుత్వంచే పథకాల మంజూరి

కొత్త ఢిల్లీ, జూన్ 4

ఒరిస్సా, బీహారు, పశ్చిమబెంగాల్, అస్సాం రాష్ట్రాలలో చేతితయారీవస్తువుల పరిశ్రమాభివృద్ధికి ఆ భారతప్రభుత్వం కొన్ని పథకాలను ఆమోదించింది. అఖిలభారత చేతివృత్తుల సంస్థ పథకాలను సిఫారసు చేసింది. ఈ పథకాల నిర్వహణకు కేంద్ర వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వశాఖ 4 లక్షల రూపాయలను మంజూరు చేసింది.

వాహనాల పన్ను

లైసెన్సు బిళ్ళలు పొందవలసిన ఆఖరుతేదీ జూన్ 14

హైద్రాబాదు, జూన్ 4

వాహనాలపన్ను స్వీకరించి 1958-59 సంవత్సరానికి హైద్రాబాద్ మునిసిపల్ కమిషనర్ గుర్తు బిళ్ళలు యిస్తారు. బిళ్ళలు పొందవలసిన తుదిగడువు 14-6-58. జూన్ 15 తర్వాత లైసెన్సులేని బండ్లను పట్టుకుంటారు.

ప్రెసిడెంట్
ఫౌన్ టెన్ పెన్

పరీక్షలవేళ పాఠశాలలో జరిగేక్రమవిరుద్ధ చర్యలు

ఉపాధ్యాయసంఘం ఆందోళన

హైద్రాబాద్, జూన్ 4

ప్రభుత్వోపాధ్యాయ సంఘ కేంద్ర కార్యనిర్వాహకసమితినిన్న 8-6-1958 మంగళవారం మధ్యాహ్నం 1 గంటకు డబీర్ పురా సెంట్రల్ హైస్కూలులో జరిగినది. శ్రీ వి.వి రాఘవాచార్యులు గారధ్యక్షత వహించారు. కార్యనిర్వాహక సమితి సభ్యులేకాక వివిధ జిల్లాశాఖల అధ్యక్ష కార్యదర్శులు ఈ సమావేశంలో ప్రత్యేకాహ్వానంపై పాల్గొన్నారు.

కార్యదర్శి శ్రీ కె. రామచంద్రారెడ్డిగారు నివేదిక లెక్కల వివరాలు సమర్పించారు. ఆయన తన నివేదికలో ప్రభుత్వంవారు ఉపాధ్యాయుల కోరికలను పూర్తిచేసే ఆశకలదనీ, ప్రాంతీయ భాషల పరీక్షలలో ఉత్తీర్ణులయ్యే కాలపరిమితి రెండేండ్లకు పొడిగింపబడ్డదనీ, ప్రభుత్వోపాధ్యాయ సంఘాన్ని, మాజీ హైద్రాబాద్ ప్రభుత్వంలోవలెనే, తెలంగాణా ప్రాంతపు ప్రభుత్వ పాఠశాలలలో పనినిచేసే ఉపాధ్యాయులందరి ఏకైక ప్రతినిధి సంస్థగా గుర్తించారనీ తెలియజేశారు.

ఉపాధ్యాయుల బిడ్డలకు ఉచిత విద్యాసౌకర్యాలు:-

ఒక తీర్మానం ద్వారా మద్రాసు ప్రభుత్వం వారు 1958-59 విద్యాసంవత్సరారంభంనుండే ఆరాష్ట్రంలో ఉన్నత తరగతులలో విద్యనభ్యసించే ఉపాధ్యాయుల బిడ్డలకు పూర్తి ఫీసు మాఫీలుచేసిన ప్రకటనపట్ల కార్యవర్గం తన హర్షాన్ని ప్రకటించినది. ఉపాధ్యాయ సంఘం ఈవరకే కోరుతూ వచ్చినట్లుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకూడా ప్రాథమిక మాధ్యమిక ఉన్నత పాఠశాలలలో నూ, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలన్నింటిలోనూ విశ్వవిద్యాలయాలు మరియు వాని అనుబంధ కళాశాలలలోనూ, విద్యాభ్యాసంచేసే ఉపాధ్యాయుల బిడ్డలకు 1958-59 విద్యాసంవత్సరారంభంనుండే పూర్తి ఫీసు మాఫీలు చేయించగలరని కార్యవర్గం కోరినది. ఈ ఫీసుమాఫీ సౌకర్యం, మరియు ఉచిత వైద్య సౌకర్యము, వసతి సౌకర్యం తక్కువ రేట్లపై ఇన్సూరెన్సుసౌకర్యం,ఉపాధ్యాయులఅవసరాలను చాలామట్టుకు తీర్చి, ఎక్కువ శ్రద్ధాసక్తులతో వారు తమ కర్తవ్య నిర్వహణం చేయడానికి దోహదం కాగలదని భావించినది.

మరియొక తీర్మానం ద్వారా ఇటీవల పాఠశాలలలో,ముఖ్యంగాపరీక్షల వేళ విద్యార్థులలో కలుగుతున్న తీవ్రమైన క్రమశిక్షణా రాహిత్యమునెడ, కార్యవర్గం తన అత్యంతమైన విచారమును, ఆందోళనను ప్రకటించినది. పాఠశాలలలో క్రమశిక్షణను కాపాడడానికి సంఘం సర్వ విధాలా కృషి చేయకలదని హామీ యిస్తున్నది. ఉపాధ్యాయులకు, పిల్లల తల్లిదండ్రులకు, సమాజంలోని అన్నివర్గాల వారికీ, ప్రత్యేకంగా విద్యార్థులకూ, దేశంలో విద్యా వ్యాప్తి కనుగుణమైన క్రమశిక్షణను సంరక్షించడానికి హృదయపూర్వకంగా ప్రయత్నించ వలసిందని కార్యవర్గం విజ్ఞప్తి చేసినది.

రాబోవు ఎగువసభ ఎన్నికలలో ఉపాధ్యాయుల పట్టభద్రులనియోజక వర్గాలలో అభ్యర్థుల విషయం కూడా కార్యవర్గం నిర్ణయించినది.

కార్యదర్శి వందన సమర్పణంతో సాయంత్రం, 6 గంటలకు సమావేశం ముగిసినది.

జమ్మి వారి “లివర్ క్యూర్”
పసిబిడ్డల లివర్ & స్ప్లీన్ వ్యాధులకు
ప్రతి నెల కార్యక్రమము

మా ఖాతాదారుల సౌలభ్యము, లాభము కొరకు మా డాక్టరు ఉత్తరాంధ్ర తెలుపబడిన ప్రదేశములలోనూ ఎదుట నమోదు చేయబడిన వేళల యందు సంప్రదింపులకు దొరుకగలరు.

గమనిక: ప్రతి ప్రదేశమందు సంప్రదించవలసిన వేళలు } ఉ॥ 9-0 గం॥ నుండి 11-0 గంటవరకు సా॥ 8- గం॥ నుండి 5 గం॥ వరకు

స్థలము.	తేది.	అడ్రసులు
నెల్లూరు	6 ఉదయం	అజంతా కేఫ్, ట్రంక్ రోడ్.
సికింద్రాబాదు.	8 ,,	షాజ్‌మహాల్ హోటల్ సరోజినీదేవి రోడ్.
హైదరాబాదు.	9 ,,	షాజ్‌మహాల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్.
తెనాలి.	12 ,,	కన్యకాపరమేశ్వరీ సత్రము.
గుంటూరు.	14 ,,	మెసర్స్: మెడికల్ స్టోర్స్, కొత్తపేట.
మచిలీపట్నము.	16 ,,	మెసర్స్: ఆనంద్ ఫార్మసి, కెమిస్ట్సు, మెయిన్ రోడ్.
రాజమండ్రి.	19 ,,	మెసర్స్: ఈశ్వర్‌దాస్ అండ్ కో అందుకంపెని దిఅంట్లు 3/101, ఇన్నీస్ పేట.
భీమవరం.	20 ,,	మెసర్స్: ప్రసాద్ సన్స్ అండ్ కో, కెమిస్ట్సు.
జంపడ్‌పూర్, ఆదివారము.	ప్రతినెల ఆఖరి	} ఆంధ్రడ్రమెటిక్ అండ్ లిటరరీ సొసైటి, సక్కి.
ఖరగ్‌పూర్.	4 వ తేది ఉదయం, సాయంత్రం.	} మెసర్స్: యునైటెడ్ మెడికల్ స్టోర్స్ కెమిస్ట్సుఅండ్ డ్రగ్గిస్ట్సు. యస్. టి. ఇ. 155, రైల్వే మార్కెట్.

జమ్మివెంకట రమణయ్య అండ్ సన్స్
బ్రాంచీలు:
గుండా కృష్ణమూర్తి బిల్డింగ్, 17/829, నాగేశ్వరరావు పంతులురోడ్ P.O. గాంధీనగర్, విజయవాడ-2.
ఓరుగంటి వారివీధి విజయనగరం సిటి.
132/1, హారిసన్ రోడ్. కలకత్తా.

4 వ మహత్తర వారం
కాశీనాథ్ ప్రొడక్షన్స్ వారి
శ్రీ రామాంజనేయ యుద్ధం
[తె లు గు]

తారాగణం: శ్రీరంజని, సంధ్య, హేమలత, రాజనాల, అమర్‌నాథ్, రఘురామయ్య, ముక్కామల, సూరిబాబు,
దర్శకత్వం:- ఆచార్య. సంగీతం జంధ్యాల.
సాగర్ & అలంకార్
హైదరాబాదు. సికింద్రాబాదు.
మరియు లక్ష్మి- వరంగల్.
Trupix మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి
ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి
వీరప్రతాప్
[తె లు గు]
తారాగణం: శివాజీగణేశన్ - పద్మిని- కన్నాంబ- నంబియార్ - తంగవేలు- రాగిణి- హెలన్.
దీపక్ మహల్ & ప్యారడైజ్
హైద్రాబాద్. సికింద్రాబాద్.
తదుపరి మార్పు:- రాజరాజేశ్వరి వరంగల్.
నవయుగ రిలీజ్.
(Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి
శ్రీ శక్తి ఫిలిమ్స్ వారి
హౌరాబ్రిడ్జి

తా॥ మధుబాల- అశోక్‌కుమార్- మదన్‌పురి- సుందర్, కె. ఎన్. సింగ్. కృష్ణకాంత్- ఓంప్రకాశ్.
సంగీతం: నిర్మాతదర్శకులు
ఓ. పి. నాయర్. శక్తి సామంత్.
రాయల్ & లిబర్టి
హైదరాబాద్ హైదరాబాద్.
Trupix జగత్ పిక్చర్స్ రిలీజ్.

వసిబిడ్డలను చదివించుటకు పాఠము
అ ఆ ఇ ఈ

వసిబిడ్డలు బాలా బలహీనులు మరియు పుష్టించిన వారగుటచే వారిని కాపాడుట మున ప్రథమునది వారిలో బలమును చేకూర్చు కొనుశక్తి సామర్థ్యములు చాల ఉన్నప్పటికిగూడ వారికి శక్తి నిచ్చు ఆహారము ఔషధము పోషణము సక్రమంగా సమకూర్చినచో పెరుగుచున్నటు వంటి శరీరమునకు “నౌనెహాల్” అనుమందును వాడించినచో శరీరమునుగట్టి పడిదృఢముగా నుండి యితరఎజబ్బునకానియ్యక కాపాడును.

నౌనెహాల్
వసిబిడ్డల ఆరోగ్యమును కాపాడుము
నౌనెహాల్ గ్రైప్ సిరప్
(నీల రంగు డబ్బలో)
పిల్లల క్రింది రోగాలతో ఉపయోగ పడును
మలబద్ధకం ● అపచనం ● పాలుపోయుడం ● విరోచనాలు ● వండ్లువచ్చుట ● యుక్రతమురిగ్గ ● పెరుగుట ● నిద్రలో భయపడుట ● నొరువచ్చుట సొల్లుకారుట ● దహం ● క్రమినాశన
నౌనెహాల్ బేబి టూనిక్
(ఎఱ్ఱ రంగు డబ్బలో)
శరీరక దౌర్బల్యం ● బాలక్షయ ● రొమకలుమైబడుట నురియుపంకరపొవుట లేకయొనుకలమీద బావువచ్చుట ● బిగుళ్లునాయుట ● రొగానివరగా నంతరదౌర్బల్యం ● గజ్జి ● జోళ్లువాపుల ● నొరువచ్చుట ● పడిశము—చలి ●
హందర్ద దవాఖాన (రజిస్టర్) ఢిల్లి
బ్రాంచీలు:-
[1] పత్థర్‌ఘట్టి, [2] ఆబిడ్ సర్కిల్ దగ్గర. [3] డబీర్‌పుర.
[4] వరంగల్. [5] విజయవాడ.



నూర్పు గోదావరిజిల్లా, రాజోలు తాలూకాలోని అయిటు కుర్రు గ్రామ కాపురస్తులు, చిద్గగన చంద్రికా వ్యాఖ్యాన కర్త, వేదపండితులగు శ్రీ బ్రహ్మశ్రీ కట్టా అగ్నిహోత్రి శాస్త్రిగారు మేనెల 26వ తేదీ సోమవారం ఉదయము స్వర్గస్తులయినారు వారివయస్సు దాదాపు 70 సంవత్సరాలు.

రహదార్ల శాఖ మాన్యులు శ్రీ యం. నరసింగరావుగారు జూన్ 9 వ తేదీ సా॥ 4-40 గంటలకు రైల్లో వాల్తేరు, చింతపల్లి, విజయనగరము, భీమునిపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాల పర్యటనకు బయలుదేరారు. తిరిగి 14 వ తేదీ ఉ॥ 6-15 గంటలకు వారు హైదరాబాద్ వస్తారు.

సెంట్రల్ రైల్వే

వేలంపాట నోటీసు

1890 సం॥ ఇండియన్ రైల్వేస్ ఆక్టు IX యొక్క 55, 56 సెక్షనుల ననుసరించి మిక్కిలి ఎక్కువ మొత్తముగా ఉన్న ఎవరికి హక్కు లేనివి మరియు ఎవరికి విడుదల చేయబడని సామానులు అనగా జనరల్ అండ్ ఇతర వస్తువులు కాచిగూడ రైల్వేస్టేషన్ గుడ్స్ షెడ్ వద్ద 1958 సం॥ జూన్ 19వ తేది గురువారమునాడు ఉ॥ 10-0 గం॥లకు బహిరంగవేలము వేయబడును.

పైకము చెల్లించు విధానము:

వేలంస్థలమువద్ద నగదు చెల్లించవలెను.

సరియైన పాట మొత్తము మాత్రమే చెల్లించవలెను.

ఎక్కువవిలువగల నోట్లు అంగీకరింపబడవు.

రైల్వే అధికారవర్గమువారు వేలంకు ఉంచబడిన వస్తువుల సరియైన వర్ణనకుగాని, లేక మొత్తమునకుగాని లేదా నాణెమునకుగాని ఎట్టిబాధ్యత వహించరు. మరియు రైల్వే అధికారవర్గము వారికి వేలం వేయదలచుకున్న వస్తువులలో వేటినైనను ఎట్టికారణములు చెప్పకుండా వేలంనుండి ఆపుదలచేయు అధికారము కలదు.

ఈ సందర్భములో పూర్తివివరములు చీఫ్ క్లర్క్, కాచిగూడ రైల్వే స్టేషన్ గుడ్స్ షెడ్ వారి నుండి పొందగలరు. వస్తువులు బుధవారము (18-6-1958) ఉ॥ 11-0 గం॥ల నుండి సా॥ 5-0 గం॥ లవరకు తనఖ చేయవచ్చును.

బ్రిగేడియర్ ఆర్డినెన్స్ హెడ్‌క్వార్టర్స్

సదరన్‌కమాండ్ పూనా వారి ఉత్తర్వుల ప్రకారం

వాహనములు, బట్టలు, మిసలేనియస్ స్టోర్సు. మరియు మేజోళ్లతునకలు మొదలగునవి వెహికిల్ సాల్వేజి సబ్‌డిపో, సికింద్రాబాద్, వారి కార్యాలయము వద్ద 9-6-1958 (సోమవారము) నాడు మరియు అవసరమైతే 10-6-1958 నాడు ఉ॥ 10-0 గం॥లకు వేలంవేయబడును. పూర్తి వివరములు, మరియు కేటలాగ్ మెసర్స్. ఆర్. యస్. క్రిబెన్ సన్ అండ్ కంపెని, గాంధి విల్లా, నాసిక్‌రోడ్, జిల్లా నాసిక్, టెలిగ్రామ్స్. 462 వారి నుండి పొందగలరు.

గోలకొండ పత్రిక

చందా రేట్లు

సంవత్సరమునకు	రు. 27 లు
అర్ధ సంవత్సరమునకు	రు. 14/-
మూడు నెలలకు	రు. 7/-
ఒక పత్రిక వెల	7 నయా పైసలు

మూడు నెలలకు తక్కువ కాలమునకు చందా తీసికొనబడదు.

మేనేజరు
గోలకొండ పత్రిక.

అమెరికన్ విశ్వ విద్యాలయాలలో ఉన్నత విద్యాభ్యాసం

దరఖాస్తులగడువు తేది 1958 జూన్ 15

న్యూఢిల్లీ, జూన్ 4

అమెరికా సాంకేతిక సహకారసంస్థ కార్యక్రమం క్రింద అమెరికన్ విశ్వవిద్యాలయాలలోను, పరిశోధనాసంస్థలలోను పోస్టుగ్రాడ్యుయేటు విద్యను అభ్యసించడానికి, పరిశోధనలు సాగించడానికి అభ్యర్థులు దరఖాస్తులను పంపేగడువు తేది 1958 జూన్ 15 అని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

నిర్దిష్ట దరఖాస్తుఫారాలు పూర్తిచేసి తెండేసి ప్రనులు పంపాలి. ఫారాలు కావల్సినవారు ఈక్రింది చిరునామాకు వ్రాయాలి.

"ఉపవిద్యా సలహాదారు, సాంకేతిక విద్యావిభాగం, కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ."—

నేడు జన్మదినోత్సవములు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశంకమీషన్ ఏజంటు టెలిఫోన్ నెం. 4941

హైదరాబాదు, జూన్ 4

120-శేర్లు.	వల్లా	ఒక్కంటికి
కొడ్డుబియ్యం	49-0-0	50-8-0
నెంబర్లు కొ॥	51-0-0	54-0-0
సాంబర్లు కొ॥	59-8-0	64-0-0
సాంబర్లు పా॥		
మూకలు	32-0-0	40-0-0
వరంగల్ సాం॥కొ॥	63-0-0	66-0-0
కందులు పెద్దవి	47-0-0	48-8-0
కందులు చిన్నవి	44-0-0	45-0-0
మినుములు	52-4-0	53-0-0
సెనగలు		41-8-0
వెల్లం	34-0-0	39-0-0
పెసర్లు కొత్తవి	58-0-0	60-0-0
తెల్లజొన్నలు	82-0-0	87-8-0
పచ్చజొన్నలు	80-0-0	80-8-0
మిరపకాయలు	140-0-0	175-0-0
పసుపు	48-0-0	49-0-0
పుల్లిగడ్డ కొ॥	10-8-0	14-8-0
చింతపండుకొ॥	34-0-0	48-0-0
వల్లవలువులు		87-8-0
తెల్లనువ్వులు	100-0-0	115-0-0
బోధన్ శక్కర	(సం॥18)	107-8-0
పెద్దకందిపప్పు	62-0-0	64-0-0
చిన్నకందిపప్పు	59-0-0	61-0-0
సెనగపప్పు	49-8-0	50-0-0
పెసరపప్పు	80-0-0	85-0-0
మినుపపప్పు	72-0-0	74-0-0
బంకపిండి	49-0-0	50-0-0
ఆముదాలు		58-8-0
12 శేర్ల మణుగు		
అల్లం	5-0-0	5-8-0
మొల్లిగడ్డ	5-8-0	8-8-0
పల్కు సూనె		15-4-0
ఆలుగడ్డలు	6-0-0	6-2-6

ఈప్రకారము యీరోజు అయిన దరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

పెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.
సిద్దంబర్ బజారు, ఫోన్: 4890.

హైదరాబాద్, జూన్ 4

బంగారం	107-8-0
అశోకపీలు	108-0-0
సవరను	71-0-0
వెండితు. 100 కి.	181-0-0
వెండి తు॥ 1కి.	1-18-6

పశ్చిమ బెంగాలు తాలూకు బరుయిపూర్‌లోని ఒక సమాజాభివృద్ధి గ్రామంలో గ్రామసేవిక అటల ద్వారా, పాటలద్వారా గ్రామీణ వ్రజానీకానికి ఉద్బోధం కలిగిస్తున్న దృశ్యం.

బీహార్‌లో వడదెబ్బమరణాల సంఖ్య ౧౦౦

జోధ్‌పూర్ డివిజనులో ఎండలకుతాళలేక 34గురి మరణం

పాట్నా, జూన్ 4

బీహార్‌లోని నీటికొరత గల ప్రాంతాలలో వడదెబ్బకు చనిపోయినవారి సంఖ్య 100కి పెరిగింది.

ఈ వారంలో కూడ వడగాల్పులు విస్తారంగా వీస్తున్నవి. మనుష్యులు, పశువుల మరణాలు నీటికొరతలకు సంబంధించిన వార్తలు గ్రామాల నుండి మిక్కుటంగా వస్తున్నవి.

నవడ పట్టణములో 75 శాతం మంచినీటి బావులు ఎండిపోయినవి. నీటికై ప్రజలు చాల దూరం వెళ్ళవలసివస్తున్నది.

తెగారి రైల్వే స్టేషన్ వద్ద ఒక ప్రయాణికురాలు వడదెబ్బకు చనిపోయింది.

జోధ్‌పూర్ డివిజన్‌లో వడదెబ్బకు 34గురు చనిపోయారనికైపూర్‌కు చేరిన వార్తల వలన తెలుస్తున్నది.

ఈ ప్రాంతంలో గతనెలరోజులుగా తీవ్రమైన ఎండలు ఉన్నవి, ఉష్ణోగ్రత చాలచోట్ల 119 డిగ్రీలవరకూ ఉంది.

జోధ్‌పూర్ డివిజన్‌లో చాలచోట్ల త్రాగు నీటికొరత ఉన్నట్లు వార్తలు చేరుతున్నవి. జోధ్‌పూర్ నగరంలో బావులు, నల్లాలవద్ద వందలాది వ్రజలు బిందెలతో క్యూలో నిలబడుతున్నారు.

ప్రభుత్వం నీటిసరఫరాకు మునిసిపాలిటీల సహాయంతో పథకాల్ని రూపొందిస్తున్నది.

హిందీ విద్యాలయస్థితి

మహబూబునగరం, జూన్ 3

దాదాపు రెండుసంవత్సరములక్రిందట హైదరాబాద్ రాజ్యహిందీ ప్రచారసభవారి పక్షమున 20 వేల రూపాయలతో ఇక్కడ ఒక హిందీ విద్యాలయ భవనము నిర్మింపబడినది. ఈవిద్యాలయస్థితి ప్రస్తుతముపూర్తిగా చెడిపోయినందున విద్యార్థులసంఖ్య రోజు రోజుకు తగ్గుచున్నట్లు తెలియుచున్నది. దీని నిర్వాహకులు స్కూల్ విద్యార్థులను తప్ప ఇతర యువకుల విషయంలో శ్రద్ధవహించకపోవుటచే విద్యార్థుల సంఖ్య తగ్గుచున్నదట.

ఇంటి పన్ను సేకరణకు వెళ్ళగా అత్యాచారం

ఖమ్మం, జూన్ 4

ఇల్లెందు తాలూకా గేటు కారేపల్లి గ్రామంలో పంచాయితీ బోర్డు సంఘంవారు ఇటీవల ఒక ఆసామీ వద్దకు యింటిపన్ను సేకరణకై ఒక పట్టిని ఇచ్చి ఆఫీసు గుమాస్తాను పంపగా ఆ ఆసామీ, వచ్చిన గుమాస్తాపై మండిపడి ఆతడు తెచ్చిన కాగితాలను చించివేసి అతనిపై చేయి చేసుకొన్నాడట. తరువాత ఆ ఆసామి కోపం పట్టజాలక పంచాయితీ సంఘ అధ్యక్షుని పట్లగూడ అసభ్యంగా ప్రవర్తించాడని తెలియవస్తున్నది.

పోలీసు ప్రవర్తనపై ఫిర్యాదు

ఖమ్మం, జూన్ 4

ఇటీవల ఇల్లెందు తాలూకా గార్ల గ్రామంలో పెండ్లికై విందుకువచ్చిన పోలీసు సబ్‌ఇన్స్పెక్టరు, స్థానిక మరొక సబ్‌ఇన్స్పెక్టరు కలిసి హరిజన వాడలోని కొంతమంది హరిజనులను యే కారణంచేతనో అక్రమంగా హింసించారని పోలీసులకు ఈ విషయం హరిజన ప్రతినిధులైన కొందరు తెలియజేయగా దర్యాప్తు జరుగుచున్నది.

(ఎ.పి)

చేపలపడవల నమూనాలు తయారీ, నిర్మాణాలలో శిక్షణ

కొచ్చిన్‌లో జూలై 1 నుంచీ ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 4

చేపల పడవల నమూనాల తయారీలోను, చేపల పడవల నిర్మాణంలోను ఆరు నెలల శిక్షణ కోర్సును కొచ్చిన్‌లోగల కేంద్ర మత్స్య విజ్ఞాన పరిశోధన కేంద్రంలో భారత ప్రభుత్వము ఏర్పాటు చేసింది.

ఈ కోర్సు 1958 జూలై 1 వ తేదీనుంచి ప్రారంభమౌతుంది. ప్రస్తుతం భారతదేశంలో పనిచేస్తున్న ప్రపంచాహార వ్యవసాయ సంస్థ తాలూకు ప్రవీణులు శ్రీ పాల్ డీవర్, శ్రీ పీటర్ గుక్టనర్ ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తారు. ఈ కోర్సు తొలిసారిగా 1957 జూలై 1 వ తేదీన ప్రారంభించ బడింది.

చిన్నరకం చేపల పడవల నమూనాల తయారీలోను, నిర్మాణంలోను ప్రాతిపదిక శిక్షణ యివ్వడానికి ఈ కోర్సు ఏర్పాటు చేయబడింది. ఈసంవత్సరం శిక్షణకు 25 మంది అభ్యర్థులను తీసుకుంటారు. వీరిలో 15 మంది ప్రభుత్వ ఉద్యోగులుంటారు. ఐదు స్థానాలు ప్రైవేటు పడవల నిర్మాణ సంస్థలకు చెందినవారికి ప్రత్యేకించబడతాయి. గతసంవత్సరంశిక్షణముగించుకున్నవారికి ఉన్నత శిక్షణకు 2 నెలల స్వల్పకాలిక శిక్షణ యివ్వబడుతుంది.

పంటల, భూసారరక్షణ విభాగం సమావేశం

సిమ్లాలో యీ నెల 6వ తేదీన

న్యూఢిల్లీ, జూన్ 4

వ్యవసాయ, పశు సంవర్ధక బోర్డుకు చెందిన పంటలూ, భూసార రక్షణ విభాగపు సమావేశం యీ నెల 6వ తేదీన సిమ్లాలో జరుగుతుంది. ఈ సమావేశానికి కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి, శ్రీ అజిత్ ప్రసాద్ జైన్ ప్రారంభోత్సవం జరుపుతారు. భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ యీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తోంది.

ఈ సమావేశంతోబాటు యీ నెల 18వ తేదీ నుంచి 15వ తేదీ వరకూ కొండజాతి ఫలప్రదర్శనంకూడా జరుగుతుంది. జమ్ము-కాశ్మీరు, పంజాబు, హిమాచలప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, బీహారు రాష్ట్రాలు యీ ప్రదర్శనంలో పాల్గొంటాయి. ఈ ప్రదర్శనంలో పాల్గొనేందుకు ప్రవేశరుసుము ఒక రూపాయి. ఈ ప్రదర్శనంలో బహుమతులు పొందిన వారికి రజత ట్రాఫీలు ఇవ్వబడతాయి,

---

కాలిఫోర్నియాలో మరో విమానప్రమాదం

కాలిఫోర్నియా, జూన్ 4

కాలిఫోర్నియానుండి బయలుదేరిన "గ్లోబ్‌మాస్టర్" అనే రవాణావిమానం నేడు యిక్కడినుంచిబయలుదేరిన కొద్దిసేపటిలోనే కూలిపోయింది. ఇందులో అయిదుగురు చనిపోయారు యిద్దరికి దెబ్బలు తగిలినవి. విమాన శోధకుడు కనపడుటలేదు. ఇది జపానుకు బయలుదేరిన సమయంలో యీ ప్రమాదం జరిగింది.

ప్రణాళికా గోష్ఠులు గ్రామాలలో పరిశీలనలు జరపాలి

పాచ్యమండల ప్రణాళికా గోష్ఠుల మహాసభ అభ్యర్థన

డార్జిలింగ్, జూన్ 4

తృతీయ ప్రణాళికను రూపొందించడానికి వీలుగా ప్రణాళికా గోష్ఠులు గ్రామాలలో పరిశీలనలు దర్యాప్తులు జరపాలని కోరుతూ పాచ్య మండల ప్రణాళికా గోష్ఠుల మహాసభ ఒక తీర్మానం చేసింది; రెండు రోజులుగా యిక్కడ జరుగుతున్న మహాసభ నిన్నటితో సమాప్తమైంది. ఈ పరిశీలనల ద్వారా సేకరించే సమాచారాన్ని పురస్కరించుకొని ప్రణాళికా గోష్ఠులు గ్రామీణాభివృద్ధి పథకాలను తయారు చేయగలవని ఆ తీర్మానములోపేర్కొన్నారు. ప్రణాళికా శాఖ ఉపమంత్రి శ్రీ ఎన్. ఎన్. మిశ్ర సమావేశానికి అధ్యక్షతవహించారు. భవిష్యత్కార్యక్రమాన్ని గురించి ఉపసంఘం తయారు చేసిన నివేదికను స్వల్ప మార్పులతో మహాసభ ఆమోదించింది. ప్రణాళికా గోష్ఠులు తమ తమ సంస్థలలోనివిద్యార్థులకు, ఉపాధ్యాయులకు చిన్న మొత్తాల పొదుపు ఉద్యమాన్ని గురించి ఉత్సాహాన్ని కలుగచేయాలని, సభ వారు అభిప్రాయ పడ్డారు.

నిరుటివలెనే ఈసంవత్సరం కూడా సెప్టెంబరు 19వ తేదీన జాతీయ ప్రణాళికా దినం జరపాలనీ, ఆరోజున సమావేశాలు, చర్చలు, ప్రదర్శనముమొదలైనవి ఏర్పాటు చేయాలనీ, సభవారు సూచించారు.

'తంబాకు' మానని భార్యగొంతుకపై వాతలుపెట్టిన భర్త

హైదరాబాద్, జూన్ 4

"తంబాకు" (పొగాకుతో కూడిన తమలపాకు వీడా) నములవద్దని ఎన్నిసార్లు భర్త చెప్పినా- అందుకలవాటు పడిన భార్య వినకపోయినందున ఆమె వాతలకు గురికావలసివచ్చింది.

గండమ్మ అన్నామె చిన్నప్పటి నుండి "తంబాకు" కు అలవాటు పడినది. భర్త లక్ష్మయ్య ఎన్నోసారులు మందలించాడు; కాని వినలేదు. ఒకరోజున ఆమె "తంబాకు" నములుతూ భోజనం తయారు చేస్తుండగా చూసి భర్తకోపించి గరిటెకాల్చి ఆమెగొంతు కమీద రెండువాతలు పెట్టాడు.

పోలీసులువచ్చి భార్యను ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చారు, భర్త మీద కేసుపెట్టారు.

(ఎ. ఎన్.ఎస్)

ఫ్రాన్సు-మొరాకో సంబంధాలు

డిగాలీ సందేశానికి మొరాకో సుల్తాన్ జవాబు

ప్యారిస్, జూన్ 4

మొరాకో సుల్తాను ఫ్రేంచి ప్రధాని డిగాలీకిచ్చిన ప్రత్యుత్తర సందేశంలో ఉత్తరాఫ్రికాతో ఫ్రాన్సు సంబంధాలు బాగుపడాలంటే, అల్జీరియన్ల స్వాతంత్ర్యాభిలాషను మన్నించటం ద్వారా అల్జీరియాలోశాంతి నెలకొల్పబడాలని పేర్కొన్నారు. డిగాలీ ప్రభుత్వము సుహృద్భావంతోటి తమ రెండుదేశాల మధ్యనున్న సమస్యల నెదుర్కొంటుందని స్వతంత్ర ప్రతిపత్తిని గౌరవిస్తుందని ఆశిస్తున్నామని వ్రాశారు.

యిది తనగమ్యస్థానానికి నలుగురు అధికారులను, యిద్దరు సైనికులను తీసుకొనివెళ్ళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది.

పత్రికలు : ప్రజా అభిప్రాయం

గోష్ఠిలో ప్రధాని రిమార్కులు

న్యూఢిల్లీ, జూన్ 4

తన విధానంలో తుచ తప్పకపోవడమంటే మూర్ఖపుపట్టుదలకు అంటిపెట్టుకొని ఉండడమేనన్నమాట అని నేడు ప్రధానినెహ్రూ ఒక విలేఖరి ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

ప్రజలతోను, విధానాలతోను వ్యవహరించవల్సివచ్చినప్పుడు ప్రధానినెహ్రూ నిక్కచ్చిగా ఉండరని ఒకరు చేసినరిమార్కును ఒక విలేఖరి నేడాయన దృష్టికి తెచ్చారు అప్పుడు నెహ్రూ "అవును. నిక్కచ్చిగా తుచ తప్పకుండా ఉండడం మంచిదికాదు ఒక్కొక్కప్పుడలా ఉండవలసిందేగాని ఎల్లప్పుడూ కాదు. ఎల్లప్పుడూ నిక్కచ్చిగా ఉండడమంటే మూర్ఖపు పట్టుదల అన్నమాటే. ఎప్పుడూ నిక్కచ్చిగా ఉండకపోవడమూ మంచిదికాదు" అన్నారు.

అభిప్రాయాలు వెల్లడించడంతో తుచ తప్పకుండా ఉండేవారు వార్తాపత్రికల్లోని సంపాదకీయ రచయితలు మాత్రమేనని నెహ్రూ పేర్కొన్నారు. వాళ్ళకు బాధ్యతలుండవు. వాళ్ళకు ఉండేవిజ్ఞానం కొద్దిపాటిది. అక్కడా ఇక్కడా కొంతసమాచారం సేకరించి దాన్ని గుచ్చెత్తి బ్రహ్మాండంగాదానిపై అభిప్రాయాలు వెల్లడిస్తూ ఉంటారు అని నెహ్రూ అభిప్రాయం వెల్లడించారు.

ప్రశ్న : వార్తాపత్రికలు ప్రజాభిప్రాయాన్ని వెల్లడించవంటారా?

నెహ్రూ: ప్రతివిషయంలోను పత్రికలు ప్రజాభిప్రాయమే వెల్లడిస్తాయని ఎవరన్నారు? ఒక్కొక్కప్పుడు అలా, మరొకప్పుడిలా ఉంటుంది. ప్రజాభిప్రాయాన్నే వెల్లడిస్తూ రకరకాల అభిప్రాయాలు తెలిపే వార్తా పత్రికలూ ఉన్నాయి. పత్రికలు తెలిపేది ప్రజాభిప్రాయంలో ఒక భాగాన్ని మాత్రమే; ఆ భాగం ఒకప్పుడు పెద్దదిగానూ ఉండవచ్చు. మరొకప్పుడు చిన్నదిగానూ ఉండవచ్చు. అదంతా విషయాన్నిబట్టి ఉంటుంది. కొన్ని విషయాలలో పత్రికలు ప్రజాభిప్రాయాన్నే వెల్లడించకపోవచ్చు. దీని విషయంలో ఇదమిత్థమని చెప్పజాలము."

నగరంలో ఇప్పటికి కలరా కేసులు 83

కార్పొరేషన్ అధికారులు వ్యాధి నిరోధానికి శ్రద్ధ తీసుకుంటున్నారు

హైదరాబాద్, జూన్ 4

నిన్న ఉదయంనుండి నేటి ఉదయం వరకు గడచిన 24 గంటల్లో ఫీవర్ ఆసుపత్రిలో 22 కలరా కేసులు చేర్చబడ్డాయి. వీటిలో 19 కేసులు హైదరాబాద్ నగరం నుండి మిగిలిన హైదరాబాద్ జిల్లానుండి వచ్చినవి.

దీనితో ఇప్పటికి ఆసుపత్రిలో చేర్చబడిన కలరాకేసులసంఖ్య 83 కు పెరిగింది. గతగురువారంనాడు నగరంలో కలరాకేసులు కనుగొనబడిన అంశం పాఠకు లెరిగినదే.

నగరంలో కలరా వ్యాధి ఉన్న ప్రాంతాలు: చుడీబజార్, ధూల్‌పేట, మంగల్‌హాట్, అంబర్‌పేట, హరాజ్ పెంటా:

కార్పొరేషన్ అధికారులు వ్యాధి నిరోధానికి అన్నివిధాల చర్యలూ తీసుకుంటున్నారు.

డిగాలికి బిక్ర సందేశం

ప్యారిస్, జూన్ 4

రాత్రి అమెరికన్ రాయబారి డిగాలికి ఐసెన్‌హోవర్ నుండి అందజేసిన సందేశంలో అతనికృషిని సానుభూతితో అర్థం చేసుకుంటున్నదని పేర్కొంటూ శుభాకాంక్షలను తెలియజేశారు.

కావలెను

ఈ క్రింది స్థలములలో గోలకొండ పత్రికను అమ్ముటకు నమ్మకమైన ఏజంట్లు కావలెను. పోస్టు ద్వారా గాని రైలు ద్వారా గాని R. T. D. బస్సు ద్వారా గాని పార్సిళ్ల పంపుటకు యేర్పాటుచేయబడును. కోరువారు ఏజన్సీ నియమములకొరకు వెంటనే వ్రాయగలరు.

1. పర్గి.	2. కొడంగల్.	3. ఇబ్రాహీంపటమ్.
4. సదాశివపేట.	5. జోగిపేట.	6. జహీరాబాద్
7. నేలకొండపల్లి.	8. కోదాడ్.	9. హుజూర్‌నగరు.
10. మిర్యాలగూడ.	11. వైరా.	12. మధిర.
13. డోర్నకల్.	14 మహబూబాబాద్.	15. ఘనపురం.
16. పర్కాల్.	17. హుజూరాబాద్.	18. మానకొండూర్
19. దేవరకదిర.	20. నారాయణపేట.	1. మఖ్తల్.
22. బోధన్.	23. సిర్పూర్ కాగజ్‌నగర్.	24. నాగర్‌కర్నూల్.
25. అచ్చంపేట.	26. గద్వాల్.	27. కర్నూల్.
28. భాన్స్‌వాడ.	29. ఆర్‌మూర్.	30. బెల్లంపల్లి.
31. మెట్‌పల్లి.	32. మోర్‌తాడ్.	33. వేములవాడ.
34. సిర్‌సిల్లా.	35. పెద్దపల్లి.	

గో. ప. మే.

109 సంయుక్త రోజు

బి. ఏ. యస్. ప్రొడక్షన్సు

పంచలక్ష్మి

తా॥ నాగేశ్వరరావు, అంజలిదేవి, రంగారావు, రేలంగి, ఏ. వి. సుబ్బారావు, సంధ్య, గుమ్మడి, ఇ. వి, సరోజ

రీగల్ - ఖైరతాబాదు.

నేడు 2 ఆటలు 6-15; 9-30

9 వ వారము: రాజరాజేశ్వరి- వరంగల్.

(Cima) నవయుగ రిలీజ్.

నేడే సా॥ 6.0 గం॥ విడుదల

గురుదత్ వారి

"ప్యాస"

తా॥ గురుదత్- వహీదరహమాన్- మాలసిన్‌హా- జానీవాకర్

సంగీతం: యస్. డి. బర్మన్.

అజంతా - సికింద్రాబాద్.

Trupix రూపమీ పిక్చర్స్ రిలీజ్

చలన చిత్రములలో సింహము వంటిది

తిరిగి వచ్చుచున్నది.

రేపటినుండి

ప్రభాత్

హైద్రాబాద్.

ఏ. వి. యమ్. వారి

"భాభి"

(హిందీ)

కర్నాటక్ ఫిల్మ్స్ రిలీజ్

(Trupix)

రేపటినుండే గొప్ప విడుదల

అశోక్ పిక్చర్ వారి

"రాగిని"

తా॥ అశోక్‌కుమార్, కిషోర్, పద్మిని, నాదిర్‌హుసేన్, సుందర్.

సంగీతము: ఓ. పి. నాయర్

జమ్‌ఖుద్ మహల్ - హైద్రాబాద్. మినర్వా - సికింద్రాబాద్.

శుక్ర, శని, ఆదివారములలో 4 ఆటలు:- 12-30, 3-30, 6-30, 9-30 గం॥

శుక్ర, శని, ఆదివారములలో 3 ఆటలు:- 3-30, 6-30, 9-30 గం॥

జమ్‌ఖుద్ మహల్ యందు మాత్రము సోమవారము నుండి గురువారము వరకు సా॥ 3-30 గం॥ ప్రత్యేక మ్యాటినీ.

Trupix ప్రకాశ్ పిక్చర్స్ రిలీజ్.

Edited, Printed Published by N. Narotham Reddy M A. for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Press Hyderabad (A.P)